## అధ్యాయము 10

# యాజకత్వము యొక్క వైఫల్యాలు

గతించిన సంవత్సరము లోపల, బంగారు దూడను చేసుకొని ఆరాధించుటవలన వారు మహావిపత్తు అనుభవించెను (నిర్గమ. 32). ఆ సంఘటనకు ముందు, దేవుడు ఆయన ప్రజలను అద్భుతరీతిగా ఐగుప్తు బంధకము నుండి విడిపించి అరణ్యము గుండ సీనాయి పర్వతమునకు నడిపించాడు. అక్కడ దేవుడు వారితో నిబంధన చేసి, వారిని ఆశీర్వదిస్తానని వాగ్దానం చేశాడు. వారు దేవుని యొక్క ఒక అద్భుతమైన ప్రత్యక్షతను చూచుటకు మరియు ఆయన ధర్మశాస్త్రమును పొందుటకు ఆధిక్యత కలిగియున్నారు. ఇశ్రాయేలు యొక్క శ్రేయస్సు స్థిరముగా చెప్పినట్టు అనిపిస్తుంది. దేవుడు వారి దేవుడైయున్నాడు; వారికి కావలసినదంతయు వారు కలిగియున్నారు; ఆయన వారికి ధర్మశాస్త్రమును మరియు ఆయనకు ప్రతిష్ఠించుటకు ఒక ఆరాధన స్థలము నిర్మించుట కొరకు సూచనలు ఇచ్చాడు; మరియు వారి త్వరలోనే వాగ్దాన దేశమునకు వెళ్లు మార్గములో ఉన్నారు. వారి భవిష్యత్తు ప్రకాశవంతముగా కనబడినది - కాని అప్పుడు ఏదో జరిగినది - బంగారు దూడ యొక్క సంఘటన! దేవుడు ఆగ్రహించాడు, అనేక ప్రజలు మరణించారు.

చరిత్ర దానికదే పునరావృతమైనది, మనము 10వ అధ్యాయములో చూచునట్లు. దేవుడు ఇశ్రాయేలును విడిచిపెట్టలేదు. వారు ప్రత్యక్ష గుడారమును ఆయన సూచనల ప్రకారము నిర్మించారు; అప్పుడు వారు దానిని పరిశుద్ధపరచి యాజకులు దానిలో సేవచేయుచు, యెహోవా వారికి ఆజ్ఞాపించిన విధముగానే సమస్తము చేయుచుండిరి. ప్రతిష్ఠత క్రమమునకు చివరన, భవిష్యత్తు మరల ప్రకాశవంతముగా కనబడినది. అప్పుడు ఏదో జరిగినది - నాదాబు అబీహుల పాపము. అహరోను యొక్క ఇద్దరు జ్యేష్ఠకుమారులు యెహోవా యెదుట "వింతైన అగ్ని" వేసిరి, దేవుడు వారిని కాల్చివేసెను. వారి ప్రతిష్ఠత తరువాత మొదటిగా గుర్తించబడిన కార్యము, యాజకత్వము, వాగ్దానముతో నిండినది, దేవుని యొక్క కటాక్షమునకు అతి జాగ్రత్తగా చెక్కబడి ప్రతిష్ఠితం చేయబడవలసినది, బదులుగా ఆయన శాపమునకు గురియైనారు.

ఈ రెండు సంఘటనవలన కలిగిన ప్రమాదము బైబిలు చరిత్ర మొత్తానికి పూర్తిగా వర్తిస్తుంది అని Richard N. Boyce సూచించాడు:

> బైబిలులో చివర వరకు కొనసాగు ఒక మాదిరి యున్నది. ఒకవేళ విషయాలు భయంకరంగా చెడియుంటే, వేచి, మరియు చివరకు కథ ఒక మంచి మలుపుకు తిరుగుతుంది. దానికి విరోధంగా, ఇక్కడ ఉన్నట్టుగా, ఒకవేళ పరిస్థితులు అత్యంత మంచిగా ఉంటె - దేవుడు ఆజ్ఞాపించుచున్నాడు, ప్రజలు లోబడుచున్నారు -

పేచియుండుము, పరిస్థితులు చివరికి చెడుకు ఒక మలుపు తీసుకొంటాయి.[1]

లేవీయకాండము 10 యాజకత్వము యొక్క వైఫల్యాలు మరియు దాని అనంతర పరిణామాల సందర్భమును ఇస్తుంది. 1 కొరింథీయులకు 10:12లో పౌలు ఇలా హెచ్చరించిన ఈ సంఘటనలను దేవుని ప్రజలు తరతరాలు గుర్తుచేసుకోవాలి: తాను నిలుచుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను.

## మొదటి వైఫల్యము: "వేరొక అగ్ని" అర్పించుట (10:1-15)

### నాదాబు అబీహుల యొక్క పాపము, మరియు దాని శిక్ష (10:1-3)

**[1]అహరోను కుమారులైన నాదాబు అబీహులు తమ తమ ధూపార్తులను తీసికొని వాటిలో నిప్పులుంచి వాటి మీద ధూపద్రవ్యమువేసి, యెహోవా తమ కాజ్ఞాపింపని వేరొక అగ్నిని ఆయన సన్నిధికి తేగా [2]యెహోవా సన్నిధి నుండి అగ్ని బయలుదేరి వారిని కాల్చివేసెను; వారు యెహోవా సన్నిధిని మృతి బొందిరి. [3]అప్పుడు మోషే అహరోనుతో ఇట్లనెను ఇది యెహోవా చెప్పిన మాట, నాయొద్దనుండు వారి యందు నేను నన్ను పరిశుద్ధపరచు కొందును; ప్రజలందరియెదుట నన్ను మహిమపరచు కొందును; అహరోను మౌనముగానుండగా.**

ఈ అధ్యాయము ఒక దిగభ్రాంతితో కూడి ఆలోచనలతో మొదలగుతుంది, నాదాబు అబీహుల యొక్క పాపము శిక్ష కధను క్లుప్తంగా వివరిస్తుంది.

**వచనము 1. నాదాబు అబీహు అహరోను** యొక్క జ్యేష్ఠ **కుమారులు** (నిర్గమ. 6:23). ముందు, వారు మోషే, అహరోను, డెబ్బది మంది ఇశ్రాయేలు పెద్దలుతో కలిసి "దూరమునుండి" యెహోవాకు సాగిలపడిరి (నిర్గమ. 24:1, 9, 10). ఈ సందర్భములో, యాజకులుగా వారి పాత్రలలో, వారు **యెహోవాకు వేరొక అగ్నిని అర్పించిరి.** వాక్యము ఇది ఎప్పుడు జరిగినదో చెప్పలేదు. బహుశ, అది 8 మరియు 9 అధ్యాయయాలలో నివేదించబడిన సంఘటనలకు అంత ముందుగా జరిగియుండదు. కొందరు అది లేవీయకాండము 9లో వర్ణించబడిన సంఘటనలు జరిగిన అదేరోజు, లేక తరువాత రోజు జరిగినదని అంటారు. యెహోవా యొక్క అభిషేక తైలము అహరోనుపై ఉండుటను గూర్చిన వాస్తవం (10:7) ఈ అధ్యాయములో తరువాత మాట్లాడుట అనునది ఈ దృక్పథమునకు రూజువుగా ఉన్నది. అయితే, ఆ దినమును వాక్యము గుర్తించనందు వలన, ఎవరు కూడ అది ఎప్పుడు జరిగినదో ఖచ్చితముగా చెప్పలేరు.

ముందటి అధ్యాయాలు ప్రత్యక్ష గుడారము ఎదుట ఉన్న యిత్తడి బలిపీఠం మీద అర్పణలను గురించి ఉన్నప్పటికీ, నాదాబు అబీహు చేత చేయబడిన పాపము బలిపీఠమునకు సంబంధించి కాదు. అది ప్రత్యక్ష గుడారం లోపల ధూప వేదికతో చేయవలసినది. ఇద్దరు యాజకులు ధూప ద్రవ్యమును వేస్తున్నారు, పశువులను కాదు. వాక్య భాగం వారు **తమ తమ ధూపార్తులను తీసికొని వాటిలో నిప్పులుంచిరని** చెప్పుచున్నది. మరియొక మాటలలో, వారు మండుచున్న నిప్పులను ధూపార్తులలో

ఉంచిరి ("ధూప పాత్రలు"; NIV) అవి అలాంటి నిప్పులను ఒక స్థలము నుండి మరియొక స్థలమునకు పట్టుకొనుటకు తయారుచేయబడి ముందుగానే మండుచున్న దానినుండి ఇతర నిప్పులు మండించుట ప్రారంభించవచ్చు. వారు **దానిమీద ధూపద్రవ్యము ఉంచి**, వారు "యెహోవాకు వేరొక అగ్ని వేసిరి."

**వచనము 2.** ఇద్దరు యాజకులు వారి "వేరొక అగ్నిని" ధూప ద్రవ్యము మీద ఉంచిన వెంటనే, **యెహోవా సన్నిధి నుండి అగ్ని బయలుదేరి వారిని కాల్చివేసెను; వారు యెహోవా సన్నిధిని మృతిబొందిరి.** వారు వారి ధూపద్రవ్యమును "యెహోవా సన్నిధిని" వేసిరి (10:1), మరియు వారు "యెహోవా సన్నిధిని మృతిబొందిరి" (10:2). ఈ పరిభాష యొక్క స్పష్టమైన అర్థము వారు ఈ పనులను (లేక వారికి జరిగిన ఈ విషయాలు) "దేవుని యొక్క సన్నిధిలో," లేక, మరింత స్పష్టమగునట్లు, ప్రత్యక్ష గుడారము యొక్క ఆవరణములో. ఒక భావనలో, అక్కడ యెహోవా నివాసము చేయు స్థలము.

యాజకులు అగ్నిచేత ప్రతిష్టించుటను దేవుడు ఆమోదాన్ని ప్రదర్శించినట్లుగానే (9:24), అగ్నిచేత జరిగించిన ఈ అర్పణను ఆయన అసమ్మతిని తెలిపాడు![2] ఈ "అగ్ని" ఎలా ఉంటుంది అనేది తెలియబడలేదు. అవకాశము ఏమిటంటే ఆ ఇద్దరు యాజకులు ఒక మెరుపు సమ్మె వంటి దానిచేత చంపబడియుండవచ్చు. మృతిబొందిన యాజకుల యొక్క "చొక్కాయిలు" అలాగే వారి శరీరాలు పూర్తిగా కాలిపోలేదు (10:5). అయినప్పటికీ, గుర్తించదగిన విషయము, దేవుడు తనకు తానే వారి పాపముపై తీర్పు నిచ్చాడు. ఆయన వారిని వెంటనే, బైబిలులో ఇతర సందర్భాలలో ఆయన చేసినట్లు నివేదించినట్లు, వధించాడు.[3]

వారి ఆకస్మిక మరణం ఒక మధ్య తరగతి పాఠకుని యొక్క మనస్సులో చాలా వరకు ప్రశ్నను రేకెత్తించేదిగా ఉంటుంది: దేవుడు నాదాబు అబీహులను మరణమునకు అప్పగించేలా చేసిన ఆ పాపము యొక్క గుణము ఏమిటి? ఆ వాక్య భాగం ఈ ప్రశ్నకు సమాధానము చెప్పుచు వారు యెహోవా "వారి కాజ్ఞాపింపని వేరొక అగ్ని" వేసిరి (సంఖ్యా. 3:4; 26:61 చూడుము).

ప్రాయశ్చిత్త దినము కొరకు చెప్పబడిన సూచనలు ధూప వేదిక నుండి వచ్చు అగ్ని దహనబలి బలిపీఠము మీద నుండి రావాలి (16:12). పర్యవసానంగా, నాదాబు అబీహు అర్పించిన "వేరొక అగ్ని" ఖచ్చితముగా వేరొక చోటి నుండి వచ్చినది. వారు యెహోవా యొక్క ఒక సులువైన ఆజ్ఞకు ఘోరముగా అవిధేయత చూపించారు. ఇంకా, 10:3 మరియు 10:10 వారు పరిశుద్ధమైన దానికి వారు ప్రత్యామ్నాయముగా అపవిత్రమైనది చేసారని సూచిస్తున్నట్లు కనబడుతుంది. దహనబలి బలిపీఠం నుండి వచ్చు అగ్ని పరిశుద్ధముగా పరిగణించబడుతుంది; ఏ ఇతర అగ్ని అయినా, వారు అర్పించిన "వేరొక అగ్ని"తో కలిపి, అది అపవిత్రమైనది. పరిశుద్ధ స్థలమును అపవిత్ర అగ్ని చేత నాశనము చేయునది మరణము ఆశించు ఒక పాపము.

సూచించబడిన ఇతర అవకాశములు:

*ప్రధాన యాజకుని చిత్రము.* 16:11-13 మరియు నిర్గమకాండము 30:7, 8 లోనున్న సూచనలు ప్రత్యక్ష గుడారపు లోపల బలిపీఠము మీద ధూపమును ప్రధాన యాజకుడు దహించాలని చెప్పినది, మరియు నాదాబు గాని అబీహు గాని ప్రధాన యాజకులు కాదు. బహుశ వారి పాపము ప్రధాన యాజకుని యొక్క ప్రత్యేక హక్కులపై

అక్రమముగా ఒక తగిన ప్రయత్నమును కలిగియుండి మరియు మితిమీరిన గర్వము యొక్క ఒక పైఖరి దిశలేని గురిని బయలుపరచినది.[4]

*ధూపద్రవ్య చిత్రము.* వారు అర్పించిన ధూపద్రవ్యము దేవుని చేత ముందుగా ఇవ్వబడిన దైవిక సూత్రము ప్రకారము సిద్ధపరచబడి యుండకపోవచ్చు (నిర్గమ. 30:34-38). బహుశా వారు వారి స్వంత ధూపమును అర్పించియుండవచ్చు. కొందరు నాదాబు అబీహు వారు "వేరొక ధూపము"ను అగ్నిపై ఉంచి, దానిని "వేరొక అగ్ని"గా చేయడం వలన నాశనమాయెనని (నిర్గమ. 30:9) ఆలోచించుదురు.

*తాగిన చిత్రం.* ఇద్దరు వ్యక్తులు వారి అర్పణ చేయుటకు ప్రత్యక్ష గుడారములోనికి ప్రవేశించినప్పుడు బహుశ తాగి ఉండవచ్చు - ఒక అవకాశము వారి మరణముల కథను వెంటనే అనుసరించు మత్తు పానీయాలు త్రాగుట నిషేధించడం అనే దానిని సూచిస్తుంది (10:8, 9). ఒకవేళ వారు అటువంటి స్థితిలో ఉంటె, వారు అర్పించిన దేదియు దేవునికి అంగీకారము కాదు.[5]

ఈ వాస్తవామును గూర్చి పాఠకుడు ఖచ్చితంగా ఉండవచ్చు: అయితే ఏదిఏమైనా మరియు ఏకారణం బట్టి వారు దానిని చేసిన, నాదాబు అబీహు యెహోవా "వారికి ఆజ్ఞాపింపని" "వేరొక అగ్నిని" అర్పించిరి (10:1). వారు దేవునికి అవిధేయత చూపిరి; మరియు ఆయన దృష్టికోణం నుండి, అది ఒక భయంకర తప్పిదము. ప్రజలు శిక్షలేమితో దేవునికి అవిధేయులు కాలేరు.

**వచనము 3.** "అలాంటి ఒక పాపమునకు దేవుడు నాదాబు అబీహులను మరణంతో ఎందుకు శిక్షించాడు?" అని ఒకరు ఆశ్చర్య పోవచ్చు **అహరోను** కూడ తనకుతాను గట్టిగా దానిని అతడు అడిగినా లేక లేకపోయినా ఆ ప్రశ్న అడుగుచూ ఉండవచ్చు. **మోషే** ఈ వివరణ అందించాడు: దేవుడు, **నాయొద్దనుండు వారియందు నేను నన్ను పరిశుద్ధపరచుకొందును; ప్రజలందరియెదుట నన్ను మహిమపరచుకొందును** అని చెప్పాడు.

ఈ మాటల ద్వారా దేవుడు ఏమి అర్థమిచ్చుచున్నాడు? ప్రథమ ఉపవాక్యం వాడబడినది, "నాయొద్దనుండు వారియందు నేను నన్ను పరిశుద్ధపరచుకొందును" (NRSV).[6] ఇతర అనువాదములలో మాటల కూర్పు NASB నకు సమాంతరముగా ఉన్నది. NKJV, "నా యొద్దకు వచ్చు వారిని బట్టి నన్ను నేను పరిశుద్ధపరచుకొందును" అని చదువుతాము. REB, "నా యొద్దకు వచ్చువారిలో నేను పరిశుద్ధపరచుకొందును" అని అనువదిస్తుంది. CEV ఉపవాక్యం యొక్క అర్థమును బహుశ మంచిగా పొందుపరుస్తుంది: "నా యాజకుల నుండి నేను గౌరవమును ఆశించుచున్నాను."

John E. Hartley ఈ వచనమును గూర్చి "ఈ విచారకర సంఘటన" యొక్క మోషే అర్థమును "యెహోవా యాజకులకు ప్రజలకు సంబంధించిన విధానము గూర్చి ఒక అవసరమైన నియమము" అని ప్రకటించాడు. యెహోవా ఆయన తన యొక్క పరిశుద్ధ లక్షణమును ఆయనకు దగ్గరిగా ఉండు వారి మధ్యలో బయలుపరచునని ఉద్ఘాటించాడు. అంటే, తన పవిత్ర స్వభావానికి సాక్ష్యమిచ్చే మార్గాల్లో అతను చర్య తీసుకుంటాడు. ఆయన పరిశుద్ధత ఆయన ప్రవర్తనను వివరిస్తుంది. Hartley దేవుని లక్షణము గూర్చి చెప్పబడినది "ఒక సాధారణ అర్థము కలిగియున్నది: యెహోవా

యొక్క పరిశుద్ధత యాజకుల నుండి గౌరవమును కోరి [קְרֹבַי, *కెరోబె*], 'ఎవరైతే నాకు దగ్గరగా ఉండునో'" అనే పదము చేత గుర్తించబడినది అని కలిపాడు. ఇంకా, ఈ విచారకర సంఘటన "సమాజము యెహోవా యొక్క పరిశుద్ధత యొక్క ఒక ఉన్నతమైన ఆలోచన కలిగి ఆయనను గౌరవించుటకు కదిలింపబడునట్లు" నివేదించబడినది.[7]

వచనము 3లో "నాయొద్దనుండువారు" అనేది దేవుని యొక్క యాజకులను సూచిస్తుంది. ఇతరులకు తిరస్కరించబడిన దేవుని సన్నిదికి ప్రవేశమును వారు కలిగి ఉన్నారు. "నేను పరిశుద్ధపరచుకొందును" అనేదానిని అనుమానము లేని అర్థము: "నేను పరిశుద్ధుడని ఎంచబడాలి." సూచన ఏమిటంటే నాదాబు అబీహు దేవునిని పరిశుద్ధముగా చూడలేదు! దేవుడు సర్వసాధారణమైనవాడని లేక సామాన్యమైనవాడని, మరియు సంపూర్ణ పరిశుద్ధతగలవాడని పరిగణించుటకు అర్హతలేనివాడని తలంచి వారు "వేరొక అగ్నిని," "అపవిత్రమైన అగ్నిని" అర్పించారు.

ఇంకా, కేవలం యాజకులు చూపించవలసిన గౌరవమే కాకుండ, మిగిలిన ఇశ్రాయేలీయులు అందరు కూడ ఆయనను గౌరవించాలని దేవుడు కోరాడు! ఈ గౌరవం రెండు విధానాలలో రావచ్చు. (1) ఒకవేళ యాజకులు దేవునికి ఆయన మాట పాటించుట ద్వారా గౌరవము ప్రదర్శిస్తే, ప్రజలు కూడా దేవుడిని వారి యొక్క కృపగల యెహోవాగా కొనియాడుదురు. (2) ఒకవేళ యాజకులు దేవునికి లోబడుటకు విఫలమైతే (నిజానికి జరిగినట్లు), అప్పుడు దేవుని యొక్క న్యాయము వారిని దర్శిస్తే ప్రజలు దేవునిని ఆయన శక్తిని ఆయన ధర్మశాస్త్రము నెరవేర్చుటకు ఆయన సామర్థ్యమును తెలిసికొని గౌరవించుటలో ఫలితమిస్తుంది. ఆయన భయానక సన్నిధి ఆయనకు స్తుతులు మహిమ ఇచ్చుటకు కూడ కారణము!

మోషే వివరణ తరువాత, **అహరోను . . . మౌనముగా ఉండెను**. అతనికి దేవుని యొక్క ఖండింపును అతని కుమారుల వధింపును నిరాకరించుటకు అతని వద్ద సరిపడ ఆధారము లేదు.

## వారి మరణములతో వ్యవహరించుట (10:4-7)

**4మోషే అహరోను పిన తండ్రియైన ఉజ్జీయేలు కుమారులైన మీషా యేలును ఎల్సాఫానును పిలిపించి - మీరు సమీపించి పరిశుద్ధస్థలము నెదుటనుండి పాళెము వెలుపలికి మీ సహోదరుల శవములను మోసికొని పోవుడని వారితో చెప్పెను. 5మోషే చెప్పినట్లు వారు సమీపించి చొక్కాయిలను తీయకయే పాళెము వెలుపలికి వారిని మోసికొని పోయిరి. 6అప్పుడు మోషే అహరోనును అతని కుమారులైన ఎలియాజరు ఈతామారును వారితో - మీరు చావకుండునట్లును యెహోవా ఈ సర్వసమాజముమీద ఆగ్రహపడకుండునట్లును, మీరు తల విరియబోసికొనకూడదు; బట్టలను చింపుకొనకూడదు కాని, యెహోవా వారిని కాల్చినందుకు మీ సహోదరులైన ఇశ్రాయేలీయుల యింటివారందరు ఏడవవచ్చును. 7యెహోవా అభిషేకతైలము మీ మీద నున్నది గనుక మీరు చావకుండునట్లు మీరు ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారములోనుండి బయలువెళ్లకూడదనెను. వారు మోషే చెప్పిన మాట చొప్పున చేసిరి.**

అహరోనుకు చెప్పుటకు ఏమీ లేకపోయినా, అధ్యాయము యొక్క ఆరంభములో నివేదించబడిన ఈ విచారకర సంఘటన ఒకవిధమైన స్పందనను కోరినది. అధ్యాయము యొక్క ఈ విభాగము ఆ స్పందనను వర్ణిస్తుంది. ఇది ఇద్దరు తిరుగుబాటు చేసిన యాజకుల యొక్క మరణములతో వ్యవహరించుట కొరకు మరియు యాజకత్వ హక్కులు బాధ్యతలకు సంబంధించి మరిన్ని సూచనలను చేర్చియుంటుంది.

**వచనములు 4, 5.** నాదాబు అబీహులు వారి పాపముల వలన చనిపోయినందు వలన, వారి శేషములు వారు తాకిన ప్రతిదానిని పాడుచేస్తాయి. అప్పుడు, దేవుడు మరణమునకు కాల్చివేసిన ఆ ఇద్దరి శరీరాలతో ఏమి చేయాలి? అహరోను అతని ఇతర ఇద్దరు కుమారులు వారిని తాకుటకు అనుమతించబడలేదు. పర్యవసానముగా, **మోషే మీషాయేలు ఎల్సాఫాను** ఆ సమస్యను చూడవలసినదిగా వారి బంధువులకు అప్పగించాడు. వారి ఆ ఇద్దరు యాజకులను **పాళెము వెలుపల** పాతిపెట్టిరి, అక్కడ వారి శవాలు దేవుని యొక్క ప్రజలను పాడుచేయలేవు.

ఈ పురుషులు అహరోనుకు ఎలా బంధువులు? నిర్గమకాండము 6లో కనుగొనబడిన వంశవృక్షము ప్రకారము, **ఉజ్జీయేలు** అమ్రాము యొక్క సహోదరుడు (నిర్గమ. 6:18), మరియు అమ్రాము అహరోను యొక్క తండ్రి (నిర్గమ. 6:20). అప్పుడు, ఉజ్జీయేలు, **అహరోను యొక్క పినతండ్రి** అహరోను కుమారులకు తాత. "మీషాయేలు ఎల్సాఫాను" ఉజీయేలు కుమారులు (నిర్గమ. 6:22) నాదాబు అబీహుల తండ్రియైన, అహరోనుకు సహోదరులు (నిర్గమ. 6:23). లేవీయకాండము 10:4లో ఉన్న **బంధువులు** అను పదము 10:6లో ఉన్న "సంబంధీకులు" అను పదము రెండు హెబ్రీ పదములో "సహోదరులు" అను అనువదించబడినది.

**వచనము 6.** వధించబడిన యాజకుల యొక్క శవములకు ఏమి జరిగినదని స్మరించిన తరువాత, రచయిత ఎవరు ఏడవాలో ఎవరు ఏడవ కూడదో బయలుపరచాడు. **అహరోను** అతని మిగిలిన **కుమారులు** కేవలం మోసపోయిన కుమారులను సహోదరులను పాతిపెట్టుటకు మాత్రమే నిషేధించబడలేదు కాని, వారు వారిని గూర్చి ఏడవకూడదని కూడ చెప్పబడినారు. వారు వారి దుఃఖమును మరణం యొక్క క్లిష్ట క్రియలు వారి **తల** విరియబోయుట లేక **బట్టలను** చింపుకొనుట వంటివాటిని చేయుట ద్వారా వ్యక్తీకరించుటకు కూడ అనుమతించబడలేదు. ఒకవేళ వారు నాదాబు అబీహుల గూర్చి ఏడిస్తే, వారి దుఃఖము దేవునికి వ్యతిరేకముగా పాపులతో కలిసియున్నట్లు అర్థము. అలాంటి ఒక సందర్భములో, వారు నాదాబు అబీహుల యొక్క విధిని పంచుకొనినట్లుగా, మరియు దేవుని యొక్క ప్రజల ప్రతినిధులుగా, మొత్తము **సమాజమును** నాశానకరమైన ప్రమాదములో ఉంచినట్టగును.

సర్వసమాజములో నున్న ఇతరులు - అహరోను యొక్క **సంబంధీకులు, ఇశ్రాయేలీయుల ఇంటివారందరు** కలిపి - **కాల్చినందుకు ఏడవవచ్చు.** అనుమానం లేకుండ, ఇది పోగొట్టుకున్న ఇద్దరు జీవితాలకు దుఃఖము వ్యక్తీకరించుటకు కాదు, కాని దేవుని ప్రజలు పాపము చేశారని తద్వారా దేవుడు ఈ ఇద్దరిని నాశనము చేయుటకు బలవంతము చేయబడెనని విచారమును తెలియచేయడము.

**వచనము 7.** అయితే, మిగిలిన యాజకులు, సాధారణ విలాపములో చేరకూడదు. వారు ప్రత్యక్ష గుడారము యొక్క ఆవరణలో ఉండాలి ఎందుకంటె వారు

అభిషేకించబడినవారు. **యెహోవా అభిషేక తైలము మీ మీదనున్నది** అనగా అర్థము వారు యాజకత్వమునకు ప్రతిష్ఠించబడ్డారు. వర్తమాన కాలము (తైలము మీ మీద నున్నది) అనేది యాజకులు కేవలం ఈమధ్యనే అభిషేకించబడినట్లు సూచిస్తుంది.[8] చ వారు ప్రతిష్ఠించబడినందు వలన, విచారపడువారితో చేరడం వారికి మరణ శిక్ష. మిలిగిన యాజకులు ప్రజలు **మోషే చెప్పిన మాట ప్రకారం** చేసిరి.

## యాజకులకు సూచనలు (10:8-15)

**[8-9]మరియు యెహోవా అహరోనుతో ఇట్లనెను - మీరు ప్రత్యక్షపు గుడారములోనికి వచ్చునప్పుడు మీరు చావకుండునట్లు నీవును నీ కుమారులును ద్రాక్షారసమునేగాని మద్యమునేగాని త్రాగకూడదు. [10]మీరు ప్రతిష్ఠింపబడిన దానినుండి లౌకికమైనదానిని, అపవిత్రమైనదానినుండి పవిత్రమైనదానిని వేరుచేయుటకును, [11]యెహోవా మోషేచేత ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించిన సమస్త విధులను మీరు వారికి బోధించుటకును ఇది మీ తరతరములకు నిత్యమైనకట్టడ. [12]అప్పుడు మోషే అహరోనుతోను మిగిలిన అతని కుమారులైన ఎలియాజరు ఈతామారులతోను ఇట్లనెను - మీరు యెహోవా హోమద్రవ్యములలో మిగిలిన నైవేద్యమును తీసికొని అది పొంగకుండ బలిపీఠము దగ్గర తినుడి; అది అతిపరిశుద్ధము. యెహోవా హోమద్రవ్యములో నుండి అది నీకును నీ కుమారులకును నియమింపబడినవంతు. [13]కావున మీరు పరిశుద్ధ స్థలములో దానిని తినవలెను; నేను అట్టి ఆజ్ఞను పొందితిని. [14]మరియు అల్లాడించు బోరను ప్రతిష్ఠితమైన జబ్బను మీరు, అనగా నీవును నీతోపాటు నీ కుమారులును నీ కుమార్తెలును పవిత్రస్థలములో తినవలెను. ఏలయనగా అవి ఇశ్రాయేలీయులు అర్పించు సమాధానబలులలోనుండి నీకును నీ కుమారులకును నియమింపబడిన వంతులు. [15]హోమద్రవ్యరూపమైన క్రొవ్వును గాక యెహోవా సన్నిధిని అల్లాడింపబడిన దానిగా దానిని అల్లాడించునట్లు ప్రతిష్ఠితమైన జబ్బను అల్లాడించు బోరను తీసికొని రావలెను. నిత్యమైన కట్టడచొప్పున అవి నీకును నీ కుమారులకును చెందును. అట్లు యెహోవా ఆజ్ఞాపించెను.**

యెహోవా నాదాబు అబీహుల యొక్క వైఫల్యతకు కూడ యాజకులకు మరిన్ని సూచనలు అందించుట చేత - బహుశ, వారు వారి బాధ్యతలను నిర్వర్తించుచుండగ పాపముచేయుటను నిషేధించుటకు ప్రతిస్పందించాడు. ఈ సందర్భములో ఇవ్వబడిన సూచనలు మూడు విభాగాలుగా ఉన్నాయి: యాజకులు ప్రత్యక్ష గుడారములో పనిచేయుచున్నప్పుడు వారు ఏమి చేయుట నిషేధించాలి (10:8, 9), యాజకులు ఏమిచేయ ఉద్దేశించబడియున్నారు (10:10, 11), మరియు వారు చేసిన పనికి యాజకులు ఏమి పొందుకొనబోవుచున్నారు (10:12-15).

**వచనములు 8-9.** *యాజకులు ఏమిచేయుటకు నిషేధించబడి యున్నారు.* వారు ప్రత్యక్ష గుడారములో సేవించుచున్నప్పుడు **యెహోవా ద్రాక్షారసమునే గాని మద్యమునేగాని త్రాగకూడదని** తనకుతానే యాజకులకు ఆజ్ఞాపించాడు. ఈ ఆజ్ఞ యొక్క ప్రాముఖ్యతను మూడు వాస్తవాలు ఉద్ఘాటిస్తాయి. (1) ఆజ్ఞ దేవుని చేత ఇవ్వబడినది.

(2) ఆ ఆజ్ఞ **తరతరాలకు ఒక నిత్యమైన కట్టడ**; భవిష్యత్తులో దానిని మార్చకూడదు లేక ఏ సమయములోనైన తిరిగి కూర్చకూడదు. (3) లోబడకపోవుట మరణమును ఆహ్వానించుట; ఆజ్ఞ యాజకులకు వారు **చావకుండునట్లు** ఇవ్వబడినది. ఇది యాజకుల యొక్క మరణములు పరోక్షముగా వారు "ద్రాక్షారసము మద్యము" త్రాగుట ఫలితముగా వచ్చినదని సూచించవచ్చు. అయితే, Christopher J. H. Wright యొక్క ముగింపు ఖచ్చితముగా సత్యము: "ఈ ఆజ్ఞ చాలా పూర్వము సూచించబడి, దాని ప్రస్తుత సందర్భములో వచ్చి, నాదాబు ఆబీహు ఒక మత్తు స్థితిలో పాపము చేయుట వలన ఇవ్వబడినది. ఇది సాధ్యము, కాని వాక్యము అలా చెప్పలేదు."[9] ఏ సందర్భములోనైన, పనిచేయుటకు పరిశుద్ధ మందిరములోనికి ప్రవేశించక ముందు మత్తు పానీయాలు త్రాగుట ఒక యాజకుని యొక్క తీర్పును బలహీనపరచవచ్చు. అది అతడు దేవుని యొక్క ఆజ్ఞలకు లోబడకుండునట్లు చేసి అతడు నిమగ్నమైయున్న తీవ్రమైన ఆత్మీయ పనిని పరిహాసము చేయవచ్చు.

**వచనములు 10, 11.** *యాజకులు ఏమిచేయ ఉద్దేశింపబడి యున్నారు.* ప్రత్యక్షపు గుడారములోనికి ప్రవేశించకముందు మత్తు పానీయాలు త్రాగుటకు వ్యతిరేకముగా నిషేధము యాజకుల యొక్క బాధ్యతలతో సంబంధించియున్నట్లు కనబడుతుంది. వారు రెండు పనులు చేయులాగున వారు దానికి దూరంగా ఉండాలి: వివిధ భాగాల యొక్క విషయాలను **వేరుచేయుటకు** మరియు **ఇశ్రాయేలునకు** దేవుని **సమస్త విధులను బోధించుటకు.** అందువల్ల ఈ అవసరతలు యాజకుని పెద్ద బాధ్యతల యొక్క ఒక మంచి సారాంశమును అందిస్తుంది.[10] ఒక మత్తులేని స్థితిలో ఉండుట అతనిని ఈ బాధ్యతలు పరిపూర్ణము చేయునట్లు చేస్తుంది.

యాజకుడు **ప్రతిష్ఠింపబడిన దానినుండి లౌకికమైనదానిని** (లేక "సాధారణమైన"; NIV) మరియు **అపవిత్రమైనదానినుండి పవిత్రమైన దానిని** వేరుచేయాలి.[11] "ప్రతిష్ఠించబడినది" అనేది యెహోవా దేవునితో దానియొక్క సంబంధమును నిర్వచిస్తుంది. ఆయన సమస్తము కలిపి పరిశుద్ధుడు (ఉదాహరణకు, యెషయా 6:3, చూడుము); అందువలన, యెహోవాకు దగ్గరగా సంబధించినది ఏదైన పరిశుద్ధము. ఇశ్రాయేలు దేవుని యొక్క ప్రజలు; అందువలన, వారు ఒక పరిశుద్ధ ప్రజలు. ప్రత్యక్షపు గుడారము దేవునికి ప్రతిష్ఠించబడినది; అందువలన అది ఒక పరిశుద్ధ "మందిరము," మరియు దానిలోపల "పరిశుద్ధ స్థలము" "అతి పరిశుద్ధ స్థలము" ఉన్నాయి. దేవునికి అర్పణలు అర్పించబడినప్పుడు, అవి "పరిశుద్ధముగా" లేక "అతి పరిశుద్ధముగా" మారాయి.

"పవితమైనది," మరియొకవైపు, ఒక ఆచార స్థితికి సంబంధించినది. దేవుడు విషయాలను "పవిత్రమైనవి" లేక "అపవిత్రమైనవి" గా పలికాడు. ఒకవేళ దేవుడు దేనినైన "అపవిత్రముగ" పలికితే, అది ఆచారబద్ధముగా "అపవిత్రము." ఒకవేళ దేవుడు దేనినైన "అపవిత్రము" గా పలకకపోతే ఏదైనా ఆచారబద్ధముగా అపవిత్రము చేయబడకపోతే అప్పుడు అది "పరిశుద్ధము"గా ఊహించబడుతుంది. ఒకవేళ ఏదైనా "అపవిత్రమైనది" (లేక "సాధారణము") అయితే లేక "అపవిత్రమైనది" "పవిత్రమైన" దానికి సంబంధములోనికి వస్తే, పాపము ఫలితముగా వచ్చి శిక్ష ఊహించవచ్చు.

యాజకులు ఒక గొప్ప వ్యవహారమును తెలిసికొనాలి; మరియు సరియైన

వ్యత్యాసాలు చేయాలి, వారు సరియైన సమాచారము ఆదేశించ గలగాలి. మత్తుపానీయము వారిని వారి పని యొక్క ఈ భాగమును చేయకుండ అడ్డుకుంటుంది.

దానికి తోడుగ, యాజకులు దేవుని యొక్క ప్రజలకు దేవుడు **మోషే ద్వారా వారితో మాటలాడిన** ఆజ్ఞలను బోధించాలి. ఈ బాధ్యత అనుమానం లేకుండ మరియొక దానికి సంబంధించి యుంటుంది. మధ్యతరగతి ఇశ్రాయేలీయుడు "లౌకికమైనదానికి" మరియు "ప్రతిష్ఠించబడినదానికి" వ్యత్యాసమును "అపవిత్రమైన" మరియు "పవిత్రమైన" దానికి వ్యత్యాసము ఎలా తెలిసికొనగలడు? అతడికి బోధించబడాలి, యాజకులు అతనికి బోధించు బాధ్యత కలిగియున్నారు. ఈ వాస్తవము యాజకుని యొక్క పాత్రకు మన అవగాహనను విస్తరిస్తుంది. అతని పని కేవలం అర్పణలు చేయడం కాదు; అతడు దేవుని యొక్క ధర్మశాస్త్రమునకు ఒక బోధకునిగా కూడ ఉండాలి. యాజకుడు త్రాగకుండ ఉండుటకు ఇది మరియొక కారణం. తాగిన మత్తులో ఎవరు కూడ సంతృప్తికరంగా బోధించలేరు.

**వచనములు 12-15.** *యాజకులు ఏమి పొందుకొన్నవై యున్నారు.* యాజకులను త్రాగిన మత్తునకు వారి బాధ్యతలను నిర్వచించుటకు వ్యతిరేకముగా హెచ్చరించిన తరువాత, నమ్మకమైన సేవకు యాజకులకు బహుమానము ఏమిటి అనేది మోషే బయలుపరచాడు. ఈ సమయములో ఈ సూచనలు ఇచ్చుటకు ఎంపిక చేసికొనుటకు అతడు మంచి కారణము కలిగియుండవచ్చు. చేర్చబడియున్న స్పష్టమైన ప్రమాదాల దృష్ట్యా, అహరోను కుమారులు బహుశ ఒకవేళ ఒక యాజకునిగా ఉండుట ప్రయత్నమునకు అర్థము అని ఆలోచించుకొనుచు యుండవచ్చు. ఒక విభిన్న అవకాశము ఈ ఆజ్ఞలు యాజకులు వారి పనిని కొనసాగించుటలో ప్రోత్సహించుటకు ఈ సమయములో ఇవ్వబడినవి. నాదాబు అబీహుల మరణము తరువాత, వారు నిజానికి వారికి అప్పగించబడిన పనులను చేయుటకు - మరియు వారి యొక్క బాధ్యతలలో ఒకటి బలుల యొక్క భాగములను భుజించుటకు అయిష్టముగా ఉన్నారు. బహుశ రచయిత ఈ సమయములో హితబోధను చేర్చుటకు ఎంపిక చేసికొనుటకు కారణము అది యాజకుల యొక్క భోజనము, 10:16-20లో అనుసరించబడిన సంఘటన యాజకుల యొక్క భోజనమునకు సంబంధించిన దానితో వ్యవహరిస్తుంది.[12] ఈ విభాగములో ఇవ్వబడిన సూచనలు ఏమిటి?

నైవేద్యమును గూర్చి, **మోషే అహరోనుతోను మిగిలిన అతని కుమారులైన ఎలియాజరు ఈతామారులతోను**, బలిపీఠము మీద దహించబడిన మొత్తము కాకుండ **నైవేద్యము తినుట** యాజకుల యొక్క ప్రత్యేకహక్కు అని చెప్పాడు (10:12, 13). అయితే, అర్పణ **అతి పరిశుద్ధము** గనుక, అది **ఒక పరిశుద్ధ స్థలములో** తినాలి. మోషే అది **బలిపీఠము ప్రక్కన** తినవలెనని చెప్పాడు. మోషే యాజకులకు వారు ఈ నైవేద్యము అర్పణను తినవచ్చునని ఎందుకంటె అది వారికి **నియమింపబడిన వంతు**, వారి హక్కు; అందువలన, మిగిలిన ఇశ్రాయేలీయుల చేత ప్రతి దినము తీసికొనిరాబడిన దానినుండి యాజకులు నైవేద్యము నుండి కొంచెము ఆహార మొత్తమును పొందుకొంటారు; కాని వారు దానిని తినివేయాలి, మరియు వారు సరియైన స్థలములో తినవలెనని ఆశించడమైనది.

**సమాధానబలులు**గా అర్పింపబడిన పశువుల యొక్క **బోరను జబ్బను**

యాజకులకు నియమింపబడినవి (10:14, 15). ఈ అర్పణలు **అల్లాడించు అర్పణ** గా తెలియబడినవి. ఎందుకంటె అవి మొదట అల్లాడింపవలెను లేక పైకెత్తవలెను, దాని అర్థము వాటిని నిర్వర్తించు యాజకుడు ఒక ఆచారమును అర్పించుచు దానిలో అతడు అర్పణను పైకెత్తి లేక అల్లాడించి అది దేవునికి ఇవ్వబడినదని ఒక విధానములో సూచిస్తాడు. అప్పుడు, బలిపీఠము మీద మిగిలిన పశువులో చాలా వరకు అగ్ని చేత అర్పింపబడిన తరువాత, యాజకుడు అత నికి చెందిన పశువు యొక్క భాగములను ఏదైనా **పవిత్ర స్థలములో** (కేవలము "ఒక పరిశుద్ధ స్థలములో" కాదు) తినుటకు అనుమతించబడతాడు (బోర మరియు జబ్బ). అతడు మాంసమును అతని మిగిలిన కుటుంబముతో పంచుకొనవచ్చు; దాని వినియోగము కేవలము యాజకులకే పరిమితం చేయబడలేదు. మరియొకసారి, యాజకులు సమాధానబలుల యొక్క ఈ భాగముల కొరకు వారు ఒక హక్కు కలిగియున్నారని యెహోవా తనకుతానే ఇచ్చిన ఒక ఆజ్ఞ వలన నిర్ధారణయైనది. అనేక సమాధానబలులు అర్పింపబడవచ్చు; యాజకులు అందువలన నైవేద్యము నుండి రొట్టెతో పాటుగా మాంసమును తినుటకు నిర్ధారించబడ్డారు.

ఈ సూచనలు, యాజకత్వము మరణకరమైన బాధ్యతలను కలిగియుండగా, అది గొప్ప బహుమానములను కూడ అందించునని అది స్పష్టము చేసినది. ప్రజలు యెహోవాకు వారి అర్పణలు తెచ్చుచుండగా, వారికి సహాయపడుచున్న యాజకులు మంచిగా పోషించబడుచున్నారు.

## రెండవ వైఫల్యము: తినబడని ఒక పాపపరిహారార్థబలి (10:16-20)

**16అప్పుడు మోషే పాపపరిహారార్థబలియగు మేకను కనుగొనవలెనని జాగ్రత్తగా వెదకినప్పుడు అది కాలిపోయి యుండెను. అతడు అహరోను కుమారులలో మిగిలిన ఎలియాజరు ఈతామారను వారిమీద ఆగ్రహపడి 17మీరు పరిశుద్ధస్థలములో ఆ పాపపరిహారార్థబలిపశువును ఏల తినలేదు? అది అతిపరిశుద్ధముగదా. సమాజము యొక్క దోషశిక్షను భరించి యెహోవా సన్నిధిని వారి నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుటకై ఆయన దానిని మీకిచ్చెను గదా. 18ఇదిగో దాని రక్తమును పరిశుద్ధస్థలము లోనికి తేవలెను గదా. నేను ఆజ్ఞాపించినట్లు నిశ్చయముగా పరిశుద్ధస్థలములో దానిని తినవలెనని చెప్పెను. 19అందుకు అహరోను మోషేతో - ఇదిగో నేడు పాప పరిహారార్థ బలిపశువును దహనబలిద్రవ్యమును యెహోవా సన్నిధికి వారు తేగా ఇట్టి ఆపదలు నాకు సంభవించెను. నేను పాపపరిహారార్థమైన బలిద్రవ్యమును నేడు తినిన యెడల అది యెహోవా దృష్టికి మంచిదగునా అనెను. 20మోషే ఆ మాట విని ఒప్పుకొనెను.**

ఈ అధ్యాయము యాజకులు ఉన్న మరియొక సంఘటనను నివేదించుచు వెళ్తుంది. మరలా, ఈ సందర్భము వారు చేయవలసినది చేయుటకు వారి యొక్క వైఫల్యమును చెప్పుచున్నది. యాజకుల విఫలయ యొక్క ఈ సందర్భము గూర్చి వింతైన విషయము, నాదాబు అబీహుల వలె కాకుండ, దేవుడు వారిని మరణమునకు అప్పగించలేదు. "ఎందుకు" అనే ప్రశ్న సమాధానము ఇవ్వబడక ముందు, ఒకరు ఏమి జరిగినదో అర్థము చేసికొనాలి.

**వచనము 16.** సారాంశము ప్రారంభమగుచుండగా, **మోషే పాపపరిహారార్థబలియగు మేకను జాగ్రత్తగా** వెదికినప్పుడు దానిని కనుగొనలేకపోయాడు. ఈ “పాపపరిహారార్థబలి ఏమిటి”? ఇది చెప్పబడలేదు. కొందరు “పాపపరిహారార్థబలియగు మేక” ను 9:15లో ప్రస్తావించబడిన ప్రజల యొక్క అర్పణగా చూస్తారు. ఒకవేళ అదే సందర్భమైతే, అధ్యాయాలు 8 మరియు 9లో ప్రతిష్ఠత/అభిషేకం పూర్తియైన క్రమము వర్ణించబడిన, అదే రోజున లేక, అధ్యాయము 10 యొక్క సంఘటనలు జరిగేనే వెంటనే జరిగియుండవచ్చు. ఇతరులు ఈ పరిస్థితిలో చేర్చబడిన “పాపపరిహారార్థబలి” ఇశ్రాయేలీయుల చేత వారి పాపముల కొరకు క్షమాపణ పొందుటకు ప్రతిదినము తీసికొనిరాబడు అర్పణలలో ఒకటిగా అనువదించబడినది.

పాపపరిహారార్థబలి కొరకు ధర్మశాస్త్రము అర్పింపబడిన జంతువు యొక్క ఒక కొంత భాగము యాజకులకు వారు తినుటకు ఇవ్వబడవలెనని (6:26, 30) మరియు మిగిలిన శేషము బలిపీఠము మీద దహింపబడవలెనని చెప్పబడినది. మోషే యాజకుల చేత తినబడవలసిన భాగము కొరకు చూచినప్పుడు, **అది కాలిపోయి యుండెను**! మోషే **అహరోను కుమారులలో మిగిలిన ఎలియాజరు ఈతామారును** వారిమీద ఆగ్రహపడ్డాడు.

**వచనములు 17, 18.** మోషే అనుమానము లేకుండ బాధపడ్డాడు ఎందుకంటె దేవుని యొక్క ఆజ్ఞలు, అతని ద్వారా చెప్పబడ్డాయి, అవి అనుసరింపబడలేదు. అతడు నాదాబు అబీహును మరణమునకు వధించిన దేవుడు మరల - ఈసారి, అహరోను యొక్క మిగిలిన ఇద్దరు కుమారులకు వ్యతిరేకముగా చేయునని ఊహించాడు. మోషే ఎలియాజరు ఈతామారుల యొక్క దృఢమైన గద్దింపు వారు **పరిశుద్ధ స్థలములో పాపపరిహారార్థబలిని తినుటకు** విఫలమగుటలో కేంద్రీకృతమైయున్నది. అతని కోపము అతని యొక్క సూచనలు అనుసరింపబడలేదు అనే వాస్తవమునకు స్పందనగా, మరియు పాపపరిహారార్థబలిచేత అందించబడు క్లిష్టమైన ప్రాయశ్చిత్తము యొక్క అర్పణగా యాజకులు తిను వాస్తవము ఉన్నాయి. దేవుడు పాపపరిహారార్థబలిని యాజకులకు ఇచ్చుట ప్రజల కొరకు **ఆ దోష శిక్షను భరించి ప్రాయశ్చిత్తము చేయుటకై**, ప్రాయశ్చిత్తము యొక్క క్రమము యాజకులు పాపపరిహారార్థబలిలో తమ వంతును తినువరకు అది సంపూర్ణము కాదు.[13] అందువలన, నిర్దేషించబడిన స్థలములో తినుటకు విఫలమగుట ప్రజల యొక్క పాపములు క్షమించబడలేదని అర్థమునిస్తాయి. మోషే యొక్క దృష్టికోణము నుండి, యాజకుల యొక్క వైఫల్యం పాపము.

**వచనము 19.** అతని కుమారులను కాపాడుకొనుటలో, ఆహారోను స్పందించాడు, **ఇదిగో నేడు పాపపరిహారార్థ బలిపశువును దహనబలి ద్రవ్యమును యెహోవా సన్నిధికి వారు తేగా ఇట్టి ఆపదలు నాకు సంభవించెను. నేను పాపపరిహారార్థమైన బలిద్రవ్యమును నేడు తినిన యెడల అది యెహోవా దృష్టికి మంచిదగునా అనెను.**

అతని స్పందన వివిధ రకాలుగా వ్యాఖ్యానించవచ్చు. అతడు ఆ రోజు యొక్క పరిస్థితులను సూచించినప్పుడు, అతడు చెప్పుచు ఉండవచ్చు - అతని ఇద్దరు కుమారులు యెహోవా యెదుట మరణించిరి అనే వాస్తవమును ఇస్తు మరియు అతడు దుఃఖించుచున్నాడు - పాపపరిహారార్థబలి తినినప్పుడు సరియైన వైఖరి కలిగియుండుట గూర్చి ఆందోళన చెందుచున్నాడు. అందువలన, దేవుని యొక్క అయిష్టతను నివారించుటకు అతడు దానిని తినలేదు.

అతడు నాదాబు అబీహుల పాపము అతనిని పాపపరిహారార్థబలి తినుటకు తగనిదిగా చేసెనని ఆలోచించి యుండవచ్చు. అతడు అందువలన ఆ దినమున ఈ ఇద్దరు పాపుల యొక్క తండ్రి పరిశుద్ధ ఆహారమును ఒకవేళ తింటే దేవుడు సంతోషించడని నమ్మాడు. తినకూడదనే అతని నిర్ణయము, అప్పుడు, దీనత్వమునకు ఒక గుర్తు అయివుండవచ్చు, ఒక రకమైన పశ్చాత్తాపము.

**వచనము 20.** అహరోను తన వేడుకోలు చేత ఏమికోరిన, అతని మంచి ఉద్దేశములను బట్టి మోషేను ఒప్పించాడు. వాక్యము చెప్పుచున్నది, **మోషే ఆ మాట విని ఒప్పుకొనెను**. మోషే యొక్క ఆరోపణ సమాధానమియ్యబడినది, అతడు సంతృప్తి చెందాడు.

నాదాబు అబీహు చంపబడినప్పుడు ఈ సంఘటన ఎందుకు నిర్లక్ష్యం చేయబడినది? జ్ఞాపకముంచుకొనవలసిన ఒక సత్యము ఏదనగా దేవుడు నాదాబు అబీహుల విషయములో తీర్పరి, న్యాయవాది, తలారి. అందువలన, పాతకునికి మరణమునకు అర్హమైన ఒక పాపము చేయబడినదనేది ఖచ్చితము. రెండవ సందర్భములో, మోషే ఆగ్రహము గలిగిన ఒక వ్యక్తి. మోషే దేవుని యొక్క ప్రవక్త ప్రతినిధి మరియు ఆయన నియమించిన నాయకుడు, కాని అతడు కూడ తప్పుచేయనివాడు కాదు; అతడు, కూడ, పాపము చేశాడు. పర్యవసానముగా, ఈ అధ్యాయములో రెండవ వైఫల్యం గూర్చి అతని అభిప్రాయం దేవుని దృష్టికోణము నుండి ప్రదర్శింపబడుతుంది అనేది మనకు ఖచ్చితము కాదు. దేవుడు పాపపరిహారార్థబలిని తినుటకు విఫలమైన వారిని మరణముతో శిక్షించనందు వలన, పాతకునికి వారి పాపము (ఒకవేళ అది ఒక పాపమైతే) మరణమునకు అర్హము కాదు అనేది ఖచ్చితము.

ధర్మశాస్త్రమునకు అవసరమైన నాదాబు అబీహుల పాపమునకు పాపపరిహారార్థబలి తినుటకు విఫలమైన యాజకులకు వ్యత్యాసము ఏమిటి? ఒక అవకాశము రెండవ వైఫల్యత అసలు ఒక పాపమే కాదు. R. Laird Harris ఏ పాపము చేరియుండలేదని ముగించాడు. అతడు వ్రాశాడు,

> అవకతవకలు జాగ్రత్త లేకపోవడం కాదు, అలాగే ధర్మశాస్త్రము యొక్క ఆత్మను ఉల్లంఘించడం కాదు. అహరోను తన కార్యాలయమును సాధారణ సూచనలైన దుఃఖిచడం, బట్టలు చింపుకోవడం, తల కత్తిరించుకోవడం మొదలగునవి వారిద్వారా అపవిత్రము చేయుటకు నిషేధించాడు. కాని అతని విచార దినమున ఉపవాసము చేయట సరియైనదే.[14]

మోషే (దేవుని యొక్క ప్రతినిధి) అహరోను యొక్క వివరణను అంగీకరించినందు వలన (REB మోషే "అహరోను సరియే అని పరిగణించాడు" అని చెప్పుచున్నది), కూడ వాదించబడవచ్చు, మరియు వైఫల్యత కొరకు ప్రాయశ్చిత్తం చేయుటకు ఒక పాపరిహారార్థబలి చేయాలనే అవసరం అని యాజకులకు సూచనేమియు లేకపోవడం వలన, ఏ పాపము చేరియుండలేదు.[15]

ఒక రెండవ అవకాశము అహరోను కుమారులు, నిజానికి చేసినది పాపము, కాని మోషే (దేవుని పక్షముగా పనిచేయుచు) వారి పాపమును నిర్లక్ష్యము చేయుటకు ఎన్నుకొన్నాడు. Don DeWelt ప్రకారం, ధర్మశాస్త్రమును పాటిస్తూ అహరోను అతని

కుమారులు ఆ దినమున దహనబలి పాపపరిహారార్థబలి చేశారని చెప్పుచు తననుతాను మొదట రక్షించుకున్నాడు; అయితే, అప్పుడు అతడు "తన లోటును స్వచ్ఛందముగా ఒప్పుకొన్నాడు గాని సహనము కరుణకు వేడుకొన్నాడు" అది వారికి జరిగిన దానినిబట్టి. అతడు, "అతడు అతని కుమారులు చిరస్మరణీయ బాధ్యతలో పంచుకొనుటకు అనర్హులముగా భావించామని" సమాజము యొక్క పాపమును భరిస్తు చెప్పాడు; వారు "పని అయ్యేంతవరకు భావించలేదు."[16] యాజకుల యొక్క క్రియలలో ఒక "లోటు" ను గూర్చి మాటలాడుట వారు దోష శిక్షకు అర్హులని ప్రకటించుట - కనీసం ఉల్లంఘన పాపము. స్పష్టముగా, ఒకవేళ తినుటకు వారి వైఫల్యత ఒక పాపమైతే, దేవుడు దానిని నాదాబు అబీహుల పాపము అంత తీవ్రముగా చూడడు.

బహుశా ఈ వాక్య భాగమును అర్థము చేసికొనుటకు మంచి మార్గము మోషే సరియైనవాడు అని, అహరోను అతని కుమారులు దేవుని యొక్క ధర్మశాస్త్రమును దోషము చేశారని ఊహించడం. ఒకవేళ అలా అయితే, ఈ రెండు వైఫల్యతలు "ఉద్దేశపూర్వక" పాపము (లేక ధిక్కార పాపము) మరియు "ఉద్దేశపూర్వకం కాని" పాపము మధ్య వ్యత్యాసమును విశదీకరిస్తుంది.[17] నాదాబు అబీహుల పాపము ఉద్దేశపూర్వకము, తెలిసి దురహంకారముగా, దేవుని యొక్క బయలుపరచబడిన చిత్తమునకు ఘోరమైన ఉల్లంఘనగా చేయబడినది.[18] మరియొక పాపము ఉద్దేశపూర్వకమైనది కాదు, బలహీన క్షణములో, పొరపాటున అది చేయబడినది. దేవుడు అనుకోకుండా పాపము చేసినవారిపట్ల కృపగల దేవుడు; వారు క్షమించబడగలరు. దానికి విరోధముగా, ధిక్కార, ఉద్దేశపూర్వక పాపముల కొరకు క్షమాపణ లేదు. అలాంటి పాపములకు నాదాబు అబీహుల శిక్ష వివరించినట్లు పరిణామాలు మరణము.

లేవీయకాండము 10 యొక్క ముగింపు అర్పణల వ్యవస్థ ఆరంభమును (అధ్యా. 1-7) మరియు యాజకత్వము (అధ్యా. 8-10) ఒక అంతమునకు తెస్తుంది. అధ్యాయము 10 యొక్క విచారకర సంఘటనలు దేవుని యొక్క ప్రతిష్ఠించబడిన, మరియు ఇప్పుడు శిక్షించబడిన యాజకుల చేత ఇశ్రాయేలీయులకు బోధించుటకు సిద్ధపరచబడినవి.

## అన్వయము

### పాపము చేయుటకు మన ధోరణి (అధ్యా. 10)

బైబిలు అంతటి యందు, మానవుని యొక్క క్రియలు పాపము చేయు ధోరణిని ప్రదర్శిస్తాయి. "అతి మంచిగా" సృష్టించబడి సంపూర్ణమైన వాతావరణములో ఉంచబడి, ఆదాము హవ్వ పాపము చేయుట ద్వారా స్పందించి పర్యవసానముగా శిక్షించబడ్డారు. దేవుని చేత సృష్టించబడిన లోకములో జీవిస్తు సృష్టిలో ఆయన మంచితనము యొక్క లాభాల చేత దీవించబడుతు, నోవాహు దినములలో మానవ జాతి బాగుచేయలేనంత పాపముగా మారుతు స్పందించారు; మరియు వారు నాశనమయ్యారు! ఐగుప్తు నుండి బానిసత్వములోనుండి రక్షించబడి ఆయనచేత ఆహారము, నీరు, కాపుదల చేత జీవించి,

ఇశ్రాయేలీయులు ఒక బంగారు దూడను నిర్మించి ఆరాధించుట చేత స్పందించారు; మరియు వారు తరువాత శిక్షింపబడ్డారు. కానాను వైపునకు దేవుని చేత పోషింపబడి కాపాడబడుతు వారు అరణ్యము గుండ వెళ్ళుచుండగ, ఇశ్రాయేలు ప్రజలు వాగ్దాన దేశమును వారికిచ్చు దేవుని సామర్థ్యములో వింతైన విశ్వాసము కొరతను ప్రదర్శించడం కొనసాగించారు. దాని ఫలితముగా, ఒక మొత్తము తరము నాశనమగు వరకు వారు అరణ్యములో తిరుగుటకు ఖండించబడ్డారు. క్రొత్త నిబంధనలో, అననీయ సప్పీర ఉదాహరణ మనము కనుగొంటాము. సంఘము ఆరంభమైన తరువాత దీవించబడుటకు వారు మొదటి క్రైస్తవులలో ఒకరైన మరియు వారి పాపములకు క్షమాపణ పొందుకున్నను, వారు పరిశుద్ధాత్మకు అబద్ధమాడి పర్యవసానముగా చంపబడిరి.

లేవీయకాండము 10 అధ్యాయము కథలో, యాజకులు గొప్ప ఆధిక్యత గలిగిన ఒక స్థానమును ఆక్రమించి ప్రతిష్ఠించబడ్డారు. అయినప్పటికీ, ఇద్దరు యాజకులు పాపము చేసి చంపబడ్డారు. బైబిలు కథలో ఒక స్థిరము ఏమిటంటే దేవుని చేత వారు దీవించబడిన విధానాలకు బదులుగా మానవుల పాపము. బైబిలును అవగాహనతో చదివడం ఎవరిదైన గర్వము తొలగించు ధోరణి గలిగి అతనిని అతడు పరీక్షించుకొని అతని స్వంత పాపముల పట్ల జాగ్రత్తగా ఉంటాడు.

## నేర్చుకొనవలసిన ఐదు పాఠములు (10:1-3)

లేవీయకాండము 10:1-3 అనేకమైన ప్రాముఖ్య వేదాంత సత్యములను బోధిస్తాయి. ఈ వాక్యములో కనబడు ఐదు సూత్రములను మనము దగ్గరగా చూద్దాము.

*దేవుని ప్రజల యొక్క నాయకులు యథార్థము.* మోషే కాలము నుండి మినహాయించబడిన యాజకులు కూడ పాపము చేయవచ్చు మరియు చేసిరి. అహరోను యాజకత్వము యొక్క వైఫల్యతలు మరియొక యాజకుని అవసరము ఇంకా ఉందనుటకు ఆధారము. క్రైస్తవులు అలాంటి ప్రధాన యాజకునిగా యేసు క్రీస్తును వ్యక్తిలో ఈరోజు కలిగియున్నారు! ఆయన ఒక సంపూర్ణమైన యాజకుడు, ఆయనలో ఏ లోపము లేదు మరియు ఎన్నడు పాపము చేయలేదు. ఆయన అహరోను నుండి రాలేదు, గాని మెల్కీసెదకు వంటి ఒక యాజకుడు. ఆయన లేవీ నుండి శారీరక వారసుడుగా ఒక యాజకుడు కాలేదు, పాపము లేని నాశనము కాని జీవితము నుండి శక్తి చేత ఆయెను (హెబ్రీ. 5:1-10; 7:1-8:2).

*విధేయత అవసరము.* దేవుడు ఎల్లప్పుడు మానవాళికి ఆయన ప్రేమను దయను చూపించాడు, కాని తిరిగి ఆయన ప్రజల నుండి విధేయతను ఆశించాడు. నాదాబు అబీహుల పాపము అనేక విషయాల చేత ఉద్దేశించబడియుండవచ్చు, కాని అది శిక్షకు అర్హమైన ఒక పాపము ఎందుకంటె దానిలో అవిధేయత ఉన్నది: వారు యెహోవా యెదుట ఆయన వారికాజ్ఞాపింపని "వేరొక అగ్ని" వేసిరి (10:1). అదే విధముగా, ఈ క్రొత్త నిబంధన కాలములో ఆయన చిత్తమునకు దేవుడు విధేయత కోరుకొనుచున్నాడు (మత్తయి 7:21-24; రోమా. 6:17, 18; 2 థెస్స. 1:6-9; హెబ్రీ. 5:8, 9).

*ఆవిష్కరణలు ప్రమాదకరము కావచ్చు.* దేవుని నిర్దేశములను తప్పిపోకుండా

పాటించకపోవడం, దేవుడు వేరొకదానిని కోరితే దాని స్థానములో మనము మంచిదని ఎంచిన దానిని ఇస్తే దేవుడు దానిని అంగీకరిస్తాడు అని అనుకోవడం చాలా ప్రమాదకరము అని అబీహు మరియు నాదాబు యొక్క కథనము మనకు బోధిస్తుంది. Richard N. Boyce వ్రాస్తూ, “ప్రత్యేకముగా, దేవునిచే ఖచ్చితముగా ఆజ్ఞాపించబడని ఆరాధన క్రమమును అనుసరించడమునకు విరుద్ధముగా అబీహు మరియు నాదాబు యొక్క కథ మనలను హెచ్చరిస్తున్నాయి”[19] అని అన్నాడు.

*ఆరాధనను గూర్చిన దేవుని ఆజ్ఞలు పాటించబడలి.* నైతికములు మరియు విలువలను గూర్చిన దేవుని ఆజ్ఞలు ప్రాముఖ్యమైనవే, కాని అంతమాత్రమున ఆరాధనను గూర్చిన ఆయన ఆజ్ఞలు ప్రాముఖ్యమైనవి కావని అర్థము కాదు. నాదాబు మరియు అబీహులు ఎవరినో గాయపరచినందుననో లేదా న్యాయమును చేయకపోవడం వలననో చంపబడలేదు కాని ప్రత్యక్షగుడారములో ఆరాధనను గూర్చి దేవుడు చేసిన ఆజ్ఞలను అనుసరించడంలో వారు విఫలమైనందున వారు చంపబడ్డారు. ఇదే విధముగా, దేవుని మనము “ఆత్మతోను” మరియు “సత్యముతోను” ఆరాధించాలి అని యేసు చెప్పిన మాటలకు (యోహాను 4:24) ఆయనను ప్రజలు ఎలా ఆరాధించాలని దేవుడు భావిస్తున్నాడో అదే విధముగా వారు ఆయనను ఆరాధించాలి అని ఆయన ఎదురుచూస్తున్నాడు అని అర్థము.

*దుష్టత్వము జరిగించువారిని శిక్షించాలని దేవుని పరిశుద్ధత కోరుతుంది.* నాదాబు మరియు అబీహుల మరణమును గూర్చి మోషే వివరిస్తూ తన పరిశుద్ధతను వెల్లడిపరచుకొను నిమిత్తము వారిపై ఆ శిక్ష వచ్చినది అని సూచనప్రాయముగా చెప్పాడు. పరిశుద్ధుడైన దేవుడు పాపపూరితమైన ప్రవర్తనను సహించడు. ప్రత్యేకముగా, తన పరిశుద్ధ స్థలము మరియు తన ప్రసన్నత ఉన్న చోటు “వేరొక” (అనగా అపరిశుద్ధమైన) అగ్నిచే అపవిత్రపరచబడడం ఆయన అనుమతించలేడు. దేవుని పరిశుద్ధతను ఎదిరించినప్పుడు, ఆ ఎదిరించినవానిని శిక్షించడం ద్వారా ఆయన పరిశుద్ధత స్పందిస్తుంది. దేవుని కేవలము ప్రేమగలవానిగా మరియు దయగలవానిగా మాత్రమే చూచేవారు ఈ విశ్వమును పరిపాలించే అత్యున్నత నాయకునికి మరొక ప్రత్యేకమైన కోణము కూడా ఉన్నది - ఎవరైనా, తన పరిశుద్ధతను పట్టించుకోకుండా శోదించబడిన వారిని భయముతో వణకునట్లు చేయు కోణము అది అని వారు గ్రహించాలి. పౌలు మాట్లాడుతూ, “కాబట్టి దేవుని అనుగ్రహమును కాఠిన్యమును అనగా పడిపోయిన వారిమీద కాఠిన్యమును, నీవు అనుగ్రహ ప్రాప్తుడవై నిలిచియున్న యెడల నీమీద ఉన్న దేవుని అనుగ్రహమును చూడుము” అని అంటున్నాడు (రోమా. 11:22). దేవుడు మంచివాడు మాత్రమే కాదు; ఆయన పరిశుద్ధత ఆయనను తీవ్రముగా కూడా ఉండులాగున కోరుతుంది.

## దేవునికి విధేయులగుట (అధ్యా. 10)

దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి విడిపించినప్పుడు, వారిని పరిశుద్ధమైన జనముగా పిలిచాడు. ఒక ప్రత్యక్ష గుడారమును నిర్మించమని వారికి ఆజ్ఞాపించి, లేవీయకాండములో ఇవ్వబడిన ఆజ్ఞలను ఇచ్చి పరిశుద్ధులుగా వారు

ఉండుటకు ఏమి చేయవలెనో బోధించాడు. “పరిశుద్ధ జనముగా” ఉండాలంటే, రక్తము ద్వారా కడుగబడిన జనముగా, అపవిత్రత నుండి పరిశుద్ధపరచబడినవారిగా, ప్రతిరోజు ఆరాధించేవారిగా, దేవునికి బలులను అర్పించువారిగా, మరియు ఇతరులందరినీ కూడా ప్రేమపూర్వాకముగా పరిగణించువారిగా ఉండవలసి ఉన్నారు.

ఈ అర్హతలన్నిటిని కూడా సమగ్రమైన ఒకే అంతిమ ఆజ్ఞలో పొందుపరచవచ్చు: దేవునికి పరిశుద్ధమైన జనముగా ఉండాలంటే, ఇశ్రాయేలు దేవునికి విధేయులవ్వాలి. లేవీయకాండము 19:37వ వచనము ఈ సత్యమును స్పష్టపరుస్తుంది: “కాగా మీరు నా కట్టడలన్నిటిని నా విధులన్నిటిని అనుసరించి నడుచుకొనవలెను; నేను యెహోవాను” (18:4, 5 చూడండి). విధేయతను కోరే ఈ వాక్యము ఇశ్రాయేలీయులతో దేవుడు మొదటిసారి నిబంధనను చేసినప్పుడు వారికి చెప్పిన విషయమునే మరలా చెప్తుంది: “కాగా మీరు నా మాట శ్రద్ధగా విని నా నిబంధన ననుసరించి నడిచినయెడల మీరు సమస్తదేశ జనులలో నాకు స్వకీయ సంపాద్య మగుదురు. సమస్త భూమియు నాదేగదా. మీరు నాకు యాజక రూపకమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనము గాను ఉందురని చెప్పుము . . .” (నిర్గమ. 19:5, 6).

ఈ విషయములో, ఇతర సందర్భములలో వలనే, నేటికాలపు దేవుని ప్రజలు - ఆత్మీయ ఇశ్రాయేలు, సంఘము - ఆనాటి కాలములో దేవుడు తన ప్రజల నుండి ఏమి కోరాడో అదే చేయవలసి యున్నారు. మనము కూడా దేవునికి విదేయులము కావాలి. “ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును” అని యేసు చెప్పాడు (మత్తయి 7:21).

అవిధేయతను గూర్చిన రెండు ఉదాహరణలను పేర్కొనుచు లేవీయకాండము విధేయత యొక్క అవసరతను చదువరులు చూచునట్లు చేస్తుంది. మనము ఆయనకు విధేయులము కావలెనని దేవుడు కోరుతున్నట్టుగా ఈ ఉదాహరణల నుండి మనము తెలుసుకొనగలము.

## అవిధేయత: దేవదూషకుడు

అవిధేయతకు ఒక ఉదాహరణ లేవీయకాండము 24:10-23లో ఉన్నది. ఇశ్రాయేలీయురాలి కుమారుడు ఒకడు మరియు ఐగుప్తీయుడు “ఆయన నామమును దూషించి శపించిరి.” అతడు మోషే ముందుకు తేబడ్డాడు, అప్పుడు దేవుడు మోషేతో అతనిని ఇశ్రాయేలు “సమాజమంతటి”చే రాళ్ళతో కొట్టించమని చెప్పాడు. అసలు నమోదు చేయునంతగా ఈ సంఘటన ఎందుకు ప్రాధాన్యమైనది? మొదటిగా, అపరాధకుల విషయములో ఇశ్రాయేలీయులు ఏమి చేయాలో వారు ఎలా తెలుసుకున్నారో ఈ సంఘటన మనకు వెల్లడిపరుస్తుంది. కొన్ని పాపముల యొక్క శిక్ష ఇప్పటికే తెలుసు, కానీ తన నామమునే దూషించి, నాలుగవ ఆజ్ఞయైన “నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరింపకూడదు; యెహోవా తన నామమును వ్యర్థముగా నుచ్చరింపువానిని నిర్దోషిగా ఎంచడు” (నిర్గమ. 20:7) అను ఆజ్ఞను మీరిన వాని విషయములో ఏమి చేయాలో దేవుడు ముందుగా చెప్పియుండలేదు. అట్టి

అతిక్రమదారుని శిక్షింపకుండా విడిచిపెట్టనని దేవుడు చెప్పాడు - కాని దేవుడు వానిని ఎలా శిక్షిస్తాడు? ఆ ప్రశ్నకు ధర్మశాస్త్రములో ఇంకను జవాబు లేదు, అందుకే దేవదూషణ చేసినప్పుడు పట్టుబడిన వ్యక్తిని ఇశ్రాయేలీయులు అతని విషయమై మోషే దేవుని వద్ద విచారణ చేసి ఆ దూషకుడు ఎలా శిక్షింపబడాలో తెలుసుకొనునంత వరకు వానిని తమ “స్వాధీనము”లోనే ఉంచుకొనిరి. అట్టి దూషకుని మరణము వరకు రాళ్ళతో కొట్టి చంపవలసినదిగా దేవుడు తమ ప్రజలకు బదులిచ్చాడు (సంఖ్యా. 15:32-36 చూడండి).

ఇదియుగాక, ఈ ఉదాహరణ ఇశ్రాయేలునకు రెండు సత్యములను ఉదాహరించింది. (1) తన ఆజ్ఞలను అనుసరించాలి అని దేవుడు ఉద్దేశించాడు. ఆయన కరుణాసంపూర్ణుడు, ప్రేమాపూర్ణుడు మరియు తమ ప్రజల పట్ల జాలిగల వాడు; కాని వారు యదేచ్ఛగా తన ఆజ్ఞలను మీరితే, వారిని అయన శిక్షించగలడు మరియు శిక్షిస్తాడు. నిజానికి, ఆయన పరిశుద్ధుడైన దేవుడు అయినందున వారిని శిక్షించే బాధ్యత ఆయనపై ఉంది. ఆయనకు విధేయులగు వారిపట్ల దేవుడు దయగలవానిగా ఎట్లు ఉన్నాడో, అదేవిధముగా ఆయనను ఎదురించువారి పట్ల ఆయన తీవ్రముగాను కోపోద్రిక్తుడై కూడా ఉన్నాడు అని ఈ వ్యక్తి అధిక ఆధారములను అందించాడు. (2) ఈ వ్యక్తి కేవలము (రక్తము ద్వారా) పాక్షికముగా ఇశ్రాయేలీయుడే అయి ఉండి దేవుని నిబంధన ప్రజల మధ్యలో నివసించువాడైనంత మాత్రమున ఆయన నిబంధనలను అనుసరించవలసిన అవసరతలేదు అని అంటే సరిపోదు. ఐగుప్తీయుడైన తండ్రిని కలిగియుండి రాళ్ళతో కొట్టబడిన ఈ వ్యక్తి “నేను పూర్తిగా ఇశ్రాయేలీయుడను కానందున, దేవుని ఆజ్ఞల విషయములో నాకు మినహాయింపు ఉంటుంది కాబట్టి, ఇశ్రాయేలు దేవుని గూర్చి నాకు తోచినది చెప్పవచ్చు” అని అనుకొని ఉంటాడు. కాని అతడు పొరబడ్డాడు! మోషే యొక్క ప్రశ్నకు దేవుడు బదులిస్తూ, “పరదేశియేగాని” లేదా “స్వదేశియేగాని” దేవదూషణ నిమిత్తము చంపబడాలి అని చెప్పాడు (24:16). వ్యక్తిగత గాయము మరియు హత్యలను గూర్చి ఆ తరువాత దేవుడు మాట్లాడడం కొనసాగించాడు: “మీరు పక్షపాతము లేక తీర్పుతీర్చవలెను. మీలోనున్న పరదేశికి మీరు చేసినట్టు మీ స్వదేశికిని చేయవలెను. నేను మీ దేవుడనైన యెహోవానని వారితో చెప్పుము అనెను” (24:22). ఇశ్రాయేలీయుల మధ్యలో నివసించాలని భావించే ఇశ్రాయేలీయేతరులు ఇశ్రాయేలీయులు ఏ ఆజ్ఞలకు లోనైయున్నారో అవే ఆజ్ఞల క్రింద ఉండవలసినవారిగా ఉన్నారు.

ఈ వాక్యభాగమునుండి ఒక విలువైన పాఠమును నేర్చుకొనవచ్చు: దేవుని నామమును వ్యర్థముగా మనము ఉచ్చరించకూడదు. ఆధునిక కాలములు దేవదూషణ, అనగా దేవుని నామమును వ్యర్థముగా, తేలికగా, మరియు అర్థరహితముగా - అంటే ఆఖరుకు దానిని శపించుటకు కూడా ఉపయోగించునంతగా గొప్ప తెగులును రప్పించింది. దేవుని నామము వ్యర్థముగా ఉచ్చరింపబడకుండా ఒక చలనచిత్రమును లేదా దూరదర్శన కార్యక్రమమును ఒకరు చూడడం చాలా కష్టముగా మారింది. నిజానికి, ప్రజలు ఒట్టుపెట్టుకొనుచు, అలా చేయుటకు దేవుని నామమును దుర్వినియోగ పరచుకోవడం చూడకుండా ఒకరు వీధులలోనికి వెళ్లి రాలేని పరిస్థితి. మనము ధర్మశాస్త్రము క్రింద నివసించుట లేదు నిజమే, కాని నిజమైన ఏకైక దేవుని

నామమును వ్యర్థముగా ఉచ్చరించడం అనేది ఇప్పటికి కూడా పాపముగానే పరిగణింపబడుతుంది. అట్టి పాపము ఈ కాలములో ఒక మరణ దండనపాత్రమైనది కాదు; కాని విశ్వమంతటికీ కూడా గొప్ప తీర్పరియైన దేవుడు దానిని గమనిస్తున్నాడు మరియు ఈ విధముగా తన నామమును వ్యర్థముగా ఉచ్చరించువారిని ఆయన తీర్పులోనికి తెస్తాడు అని మనము ఖచ్చితముగా నమ్మవచ్చు.

ఇంకా చూస్తే, ఇశ్రాయేలీయులు నేర్చుకొన్నట్లుగానే మనుష్యులు ఆయనకు విధేయులవ్వాలని దేవుడు అనుకొంటున్నాడనియు, వారు అలా ఉండనప్పుడు వారిని శిక్షిస్తాడనియు మనము నేర్చుకోవాలి. దేవుని గొప్ప కరుణపై ప్రజలు ఆధారపడుతుండవచ్చు. "నేను పాపము చేసాను అని నాకు తెలుసు, కాని ఆయనకు అవిధేయుడనైనందున దేవుడు నన్ను ఎన్నటికీ శిక్షించడు ఎందుకంటే ఆయన కరుణగల వాడు" అని వారు ఆలోచిస్తుండవచ్చు. లేవీయకాండము 24లో పేర్కొనబడిన పేరు తెలుపబడని దూషకుడు మనకు ఉత్తమమైన పాఠమునే బోధించాలి. దేవుడు పాపమును శిక్షించగలడు, శిక్షిస్తాడు మరియు శిక్షించాలి. ఒకరిని శిక్షించనంతగా దేవుడు ఎంతో కృపగలవాడు అని మనము అనుకొంటూ పాపములోనే ఇష్టపూర్వకముగా మనము కొనసాగకూడదు.

## అవిధేయత: "వేరొక అగ్ని"

లేవీయకాండములో అవిధేయతకు మనకున్న మరొక ఉదాహరణ 10వ అధ్యాయములో చూడవచ్చు. అధ్యాయములు 8 మరియు 9 యాజకుల యొక్క ప్రతిష్ఠను గూర్చి తెలుపుతున్నాయి. తరువాత, 10వ అధ్యాయములో, యాజకులను ప్రతిష్ఠించిన తరువాత యాజకుల మొట్టమొదటి నమోదిత అధికారిక క్రియ అవిధేయత అనే క్రియ. 10:1, 2లో ఈ క్రింది విధముగా చదువుతాము:

> అహరోను కుమారులైన నాదాబు అబీహులు తమ తమ ధూపార్తులను తీసికొని వాటిలో నిప్పులుంచి వాటి మీద ధూపద్రవ్యమువేసి, యెహోవా తమ కాజ్ఞాపింపని వేరొక అగ్నిని ఆయన సన్నిధికి తేగా యెహోవా సన్నిధి నుండి అగ్ని బయలుదేరి వారిని కాల్చివేసెను; వారు యెహోవా సన్నిధిని మృతి బొందిరి.

ఈ ఇద్దరు యాజకులు ఏమి తప్పిదము చేసారు? ధూపమును ప్రతి ఉదయము మరియు సాయంత్రము ప్రత్యక్ష గుడారములోని పరిశుద్ధ స్థలములో ఉన్న ధూపవేదికపై వేయాలి. ఈ ధూపవేదిక కొరకు "అగ్ని"ని ప్రత్యక్ష గుడారమునకు వెలుపల ఉన్న దహన బలిపీఠములో మండుతున్న "అగ్ని" నుండి తీసికొని వెళ్ళాలి (16:12).[20] నాదాబు మరియు అబీహులు ఈ ఆజ్ఞను మీరి "వేరొక అగ్ని"ని అర్పించారు, అంటే దేవుడు "వారికి ఆజ్ఞాపింపని" అగ్నిని అర్పించారు. వేరొక మాటలలో చెప్పాలంటే, దేవుడు ప్రత్యేకముగా చెప్పిన ఆ బలిపీఠము నుండి కాక ఆ ప్రత్యక్షగుడారములోనికి వేరొక చోట నుండి తీసికొనిన అగ్నిని తీసికొని వెళ్ళారు.[21] ఫలితముగా, దేవుడు పై నుండి అగ్నిని పంపించి వారిని నాశనము చేసాడు. వారు అవిధేయులయ్యారు. ఈ సందర్భముగా, తప్పు చేసినవారిని రాళ్ళతో కొట్టి చంపమని దేవుడు ప్రజలకు చెప్పలేదు. ఆయనే వారిని

చంపాడు!

వారి మరణములు సంభవించిన తరువాత, మోషే ప్రత్యేకమైన నిర్దేశములను ఇచ్చాడు. దేవుని వారు గౌరవపరచక ఆయనను "పరిశుద్ధమైన" వానిగా ఎంచని కారణమున ఇద్దరు దోషులు మరణించారు అని మోషే సూచించాడు (10:3). వారి శరీరములు ఎటువంటి కార్యక్రమమును జరుపకుండానే "పాళెమునకు వెలుపల" పాతిపెట్టవలసివచ్చింది, దీనికి కారణము బహుశ వారి పాపము వలన పాళెము అపవిత్రపరచబడకుండా ఉండుటకు కాబోలు (10:4, 5). మృతినొందిన ఆ దోషుల విషయములో అహరోను మరియు అతని కుటుంబము ప్రలాపించలేక పోయారు; ఆ ప్రత్యక్ష గుడారము యొక్క పరిసరములను కూడా వదిలి వెళ్ళుటకు వారు అనుమతించబడలేదు; లేనియెడల, వారు కూడా చంపబడేవారే (10:6, 7 చూడండి). 10:8-11లో యాజకత్వమును గూర్చి దేవుడు క్రొత్త ఆజ్ఞను ఇచ్చాడు: సేవించుటకు యాజకులు ప్రత్యక్ష గుడారములోనికి ప్రవేశించుటకు మునుపు యాజకులు మద్య పానీయము ఏదియూ తీసికొనకూడదు. "పరిశుద్ధము అపరిశుద్ధము మరియు పవిత్రము మరియు అపవిత్రము" అను వాటిమధ్య వ్యత్యాసమును వారు చూడాలి, అలాగే వారు ఇశ్రాయేలీయులకు దేవుని కట్టడలను కూడా బోధించగలిగి ఉండాలి. ఈ సమయములో ఈ ఆజ్ఞను పొందుపరచడం వలన నాదాబు మరియు అబీహు అనువారు పరిశుద్ధ స్థలములోనికి మత్తులో ఉండగా ప్రవేశించారు అని కొంతమందిని ఆలోచించునట్లు చేసింది. ఇట్టి కార్యము మరలా జరుగకుండా నివారించుటకు, దేవుడు ఈ ఆజ్ఞను ఇచ్చాడు.

నాదాబు మరియు అబీహుల విషయములో దేవుడు చాలా దురుసుగా ప్రవర్తించి తన ప్రజలకు ప్రాముఖ్యమైన పాఠమును బోధించు నిమిత్తము ఈ సంఘటనను తన పరిశుద్ధ గ్రంథములో నమోదు చేయించాడు - ఆ పాఠమేమనగా, ఆయన పరిశుద్ధత కారణాన తన ప్రజలచే ఆయన సరియైన విధేయత చూపబడాలి అనే విషయం. ఒకవేళ మనుష్యులు తమ్ముతాము సమర్థించుకొని ఉంటే, వారు అజ్ఞానులమని చెప్పుకోలేక పోయేవారే. ఎటువంటి అగ్నిని దేవుడు కోరుతున్నాడో వారికి బాగుగా తెలుసు.

అయినప్పటికీ, వారి ప్రవర్తనకు వారు ఇతర సాకులు చెప్పలేరు. ఉదాహరణకు, ఈ క్రింద తెలుపబడిన సాకులలో ఏదేని ఒకటి వారు చెప్పి ఉండవచ్చు:

1. "ముఖ్యమైన విషయము ధూపము వేయడమే; మేము అదే చేసాము. ఆ ధూపమును వేయుటకు అగ్నిని ఎక్కడ నుండి తెచ్చామో అంత ప్రాముఖ్యము కాదు."
2. "అగ్నిని ఎక్కడ నుండి తేవాలో మాకు తెలుసు, కాని అది చాలా కష్టము. మరింత వీలుగా ఉండే చోట నుండి మేము అగ్నిని తెచ్చాము. ఖచ్చితముగా, మరింత మంచిదైన మరియు ప్రభావంతమైన మా పనికి దేవుడు సమ్మతిస్తాడు."
3. "దేవునికి ఏమి అవసరమో మాకు తెలుసు - కాని ఆయన ప్రేమగలవాడు మరియు కరుణసంపన్నుడు అని కూడా మాకు తెలుసు! ఖచ్చితముగా, ఆయన చెప్పిన విధములోనే *సరిగా* చేయాలని ఆయన చెప్పడం లేదు;

మరియు ఒకవేళ ఆయన అలా చెప్పిన కూడా, ఆయన చెప్పిన దానికంటే కొంచెము తేడాగా ఉండే అగ్నిని అర్పించడమనే చిన్న తప్పిదము వలన ఆయన ఎవరినీ కూడా శిక్షించడు!"

వారు చెప్పిన సాకులు ఏవైనా కావచ్చు, దేవుడు వారిని అంగీకరించేవాడే కాదు. వారు అవిధేయులయ్యారు, మరియు ఆ అవిధేయతకు వచ్చే జరిమానా స్వయంగా దేవుని ద్వారానే జరుపబడే ఘోరమైన మరణమనే ప్రక్రియ. ఈ సందర్భములో, విధేయతను ఆశిస్తూ దానినే కోరేవానిగా మరియు అవిధేయులైన వారిని నాశనము చేసేవానిగా తన్నుతాను దేవుడు దేవునిగా కనబరచుకొన్నాడు.

ఈ కథనమునకు అనుబంధము వంటిదానిని 10వ అధ్యాయము ఆఖరు ఐదు వచనములలో చూడవచ్చు. పాప పరిహారార్థబలి యొక్క మేక పరిశుద్ధ స్థలములో యాజకులచే తినబడలేనట్లు మోషే కనుగొని, అహరోనుకు మిగిలిన ఇద్దరు కుమారులైన ఎలియాజరు మరియు ఈతామారు అనువారలను కోపముతో ఖండించాడు, ఎట్లనగా పాప పరిహారార్థబలి విషయములో దేవుని ఆజ్ఞను వారు అనుసరించలేదు గనుక (10:16-18; 6:26, 29 చూడండి).[22] మోషే చూపిన నిందకు అహరోను తన స్పందన ఇస్తూ: "అందుకు అహరోను మోషేతో ఇదిగో నేడు పాప పరిహారార్థ బలిపశువును దహనబలిద్రవ్యమును యెహోవా సన్నిధికి వారు తేగా ఇట్టి ఆపదలు నాకు సంభవించెను. నేను పాపపరిహారార్థమైన బలిద్రవ్యమును నేడు తినినయెడల అది యెహోవా దృష్టికి మంచిదగునా అనెను" (10:19). ఒక విధముగా చూస్తే, ఆ దినమున సంభవించిన అనుభవముల తరువాత - అంటే తమ అవిధేయత వలన తన పెద్ద కుమారుల ఇద్దరి మరణము తరువాత - పాప పరిహారార్థబలిలో యాజకునికి రావలసిన భాగమును తినడం అనేది మంచిది కాదు అని అహరోను అంటున్నట్లుగా ఇక్కడ అనిపిస్తుంది. బహుశ అతను, "నేడు, నా కుమారులలో ఇద్దరు పాప పరిహారార్థ బలిని మరియు దహన బలిని అర్పించారు; వారే బలులుగా మారిపోయారు, తమ పాపముల వలన దేవునిచే దహించబడ్డారు. ఈ పాప పరిహారార్థబలిలోని యాజకుల భాగమును సహితము నేను తినలేనంతగా వారి పాపము నన్ను ప్రభావితము చేస్తుంది. నేను కూడా చేస్తున్నది దేవుని దృష్టికి అనుకూలముగా ఉంటుందని నాకు అనిపించడము లేదు" అని అన్నట్లుగా ఉంది. అహరోను యొక్క అర్థము ఏమైనప్పటికీ, పాప పరిహారార్థబలిలోని తన భాగమును తినకపోవుటకు గల కారణమును మోషే అంగీకరించాడు.

ఈ అనుబంధములో ఉన్న శుభవార్త ఏమంటే దేవుని ఆజ్ఞలను అనుసరించడములో ప్రతి ఒక్క వైఫల్యమును కూడా దేవుడు మరణదండన పాత్రమైనదిగా ఎంచడు. నాదాబు మరియు అబీహు విషయములో దేవుడు న్యాయమును చేసాడు అన్నది వాస్తవమే; తినబడని బలి విషయములో కూడా మోషే ఎలియాజరు మరియు ఈతామారు విషయములో తీర్పు చేసాడు. దేవుని తీర్పునకు మరియు మానవుల తీర్పునకు మధ్య వ్యత్యాసములు ఉన్నాయి. చాలా మంది దానిని తప్పుగా చేయవచ్చు; కాని దేవుడు మాత్రము ఎప్పుడు సరియైనదే చేస్తాడు!

ఈ సందర్భములో మోషే సరియగు విధముగనే దేవునికి ప్రాతినిధ్యం వహించాడు

అని భావిస్తూ, పాటించవలసిన ఈ రెండు వైఫల్యముల విషయములో గల వ్యత్యాసములు ఏవి? దీనికి జవాబు, మొదటి సందర్భములో, నాదాబు మరియు అబీహు అనువారు యిచ్ఛపూర్వకముగానే పాపము చేసారు. దేవుడు వారి నుండి ఏమి ఆశిస్తున్నాడో తెలిసికొనియుండి కుడా, వారు యిచ్ఛపూర్వాకముగానే పాపము చేసారు. మరొక ప్రక్క ఆహారోను మాత్రము పవిత్ర ఉద్దేశముతోనో (తన్ను తాను అయోగ్యునిగా భావించాడు గనుక) లేక అజ్ఞానముతోనో (అతడు దిగులు పడి ప్రలాపించి ఉన్నాడు గనుక) ధర్మశాస్త్రములోని నిర్దేశములను పూర్తిగా అనుసరించడంలో వైఫల్యం పొందాడు. యిచ్ఛపూర్వకముగా పాపము చేయుటకును మరియు అనుకోకుండా పాపము చేయుటకును (అంటే తెలియకుండా, అజ్ఞానములో, లేదా బలహీన క్షణములో) మధ్య గొప్ప వ్యత్యాసము ఉన్నదని ఈ ఉదాహరణలు మనకు బోధిస్తున్నాయి. యిచ్ఛపూర్వకముగా పాపము చేయువారి పట్ల దేవుడు చాలా ఖచ్చితముగా మరియు ఉగ్రత గలవారుగా ఉంటాడు; కాని బలహీనతలో లేదా అజ్ఞానములో క్షణికమాత్రములో ఆయన చెప్పిన ఆజ్ఞలన్నిటిని పాటించడంలో విఫలమైనవారి విషయములో ఆయన కరుణాసంపన్నుడుగా ఉంటాడు.

## నేటికాలములో ప్రజల అవిధేయత

ఈ ఉదాహరణల నుండి, అలాగే దేవుని కట్టడలు మరియు ఆజ్ఞలన్నిటినీ గైకొనమని భావార్ధముగా చెప్తున్న ఈ ఆజ్ఞల నుండి మనము ఏమి నేర్చుకోవాలి? దేవునికి విధేయత చూపడం అనేది మనము నేర్చుకోవాలి!

ధర్మసంబంధముగా ఉండడం మంచిదే, కాని ఒక ధర్మమును అనుసరించినంత మాత్రమున ఒకరు రక్షింపబడగలరు అనే హామీ లేదు. ఆయనకు విధేయులగు వారికి మాత్రమే క్రీస్తు రక్షణకర్తగా ఉన్నాడు (హెబ్రీ. 5:8, 9)!

బల్యర్పణలు ఎన్నటికిని కూడా విధేయత స్థానమును ఎన్నడూ చేరుకోలేవు. పాతనిబంధనలో, ప్రవక్తయైన సమూయేలు ఒక నియమమును ప్రకటించాడు అది ఇప్పటికీ సత్యమే:

> అందుకు సమూయేలు తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుటవలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహనబలులను బలులను అర్పించుటవలన ఆయన సంతోషించునా? ఆలోచించుము, బలులు అర్పించుటకంటె ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ల క్రొవ్వు అర్పించుటకంటె మాట వినుటయు శ్రేష్ఠము (1 సమూ. 15:22).

దేవుని ఆరాధించడం ప్రాముఖ్యం, కాని విధేయత లేని ఆరాధనలో విలువ ఉండదు.

నేటి కాలములో అనేకులు దేవునికి అవిధేయులుగా ఉంటున్నారు. క్రైస్తవులుగా మారాలని ఆయన ఇచ్చిన ఆజ్ఞలను పాటించడానికి కొందరు విస్మరిస్తున్నారు. రక్షింపబడుటకు ఒకరు చేయవలసిన పని విషయములో, వారినడిగితే వారు "క్రీస్తును నీ వ్యక్తిగత రక్షకునిగా స్వీకరించాలి" అని వారు చెప్తారు - అసలు ఈ విషయమునే పరిశుద్ధ గ్రంథము చెప్పడం లేదు. మామూలుగా, విశ్వాసము ద్వారా మాత్రమే ప్రజలు రక్షణ పొందుతారు అని వారు బోధిస్తారు. అయినప్పటికీ, నశించుచున్న

జవాబుదారీలైన ప్రజలు యేసుక్రీస్తునందు విశ్వసించాలని పరిశుద్ధ గ్రంథము సెలవిస్తుంది (యోహాను 8:24), వారి పాపముల విషయములో పశ్చాత్తాపపడాలని (అపొ. 17:30), ప్రభువు నందు తమ విశ్వాసమును ఒప్పుకోవాలని (రోమా. 10:9, 10), మరియు పాప క్షమాపణ నిమిత్తము క్రీస్తులోనికి బాప్తిస్మము పొందాలని (అపొ.కా. 2:38; 10:48; 22:16) పరిశుద్ధ గ్రంథము బోధిస్తుంది. రక్షింపబడాలని అనుకొనే ఎవరైనా సరే దేవుని యొక్క ఈ ఆజ్ఞలకు విధేయులు కావాలి. ఇట్టి విధేయతకు ప్రత్యామ్నాయము ఏమిటి? ప్రభువు తిరిగి వచ్చునప్పుడు, "దేవుని నెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన" చేయును (2 థెస్స. 1:7, 8). ప్రభువు తిరిగి వచ్చునప్పుడు ఆయనచే నశింపజేయబడకుండా ఉండుటకు, సువార్తకు ప్రజలు లోబడాలి!

ఆరాధనను గూర్చిన దేవుని ఆజ్ఞలకు లోబడుటకు కొందరు తిరస్కరిస్తుంటారు. ప్రజలు ఆయనను "ఆత్మతోను" మరియు "సత్యముతోను" ఆరాధించాలని దేవుడు భావిస్తున్నాడు (యోహాను 4:24). ఆరాధనను గూర్చిన సత్యము మనకు ఎలా తెలుస్తుంది? దేవుని "వాక్యమే సత్యము" (యోహాను 17:17). మనము దేవుని సత్యమందు ఆరాధిస్తే, పరిశుద్ధ గ్రంథము నిర్దేశిస్తున్నట్లుగానే మనము ఆయనను ఆరాధించాలి.

ఇతర విషయములతో పాటు, మొదటి శతాబ్దములోని సంఘ ఆరాధనలోని సంగీతము అవాయిద్యముగా - అంటే వాయిద్యముల మేళవింపు లేనిదిగా ఉన్నదని క్రొత్తనిబంధన మనకు బోధిస్తుంది. ఆదిమ క్రైస్తవులు ఆరాధించునప్పుడు తమ హృదయములలో పాడుతూ కీర్తించవలెనని వారు బోధింపబడ్డారు (ఎఫెసీ. 5:19; కొలొస్స. 3:16 చూడండి). నేడు తమ ఆరాధన కార్యక్రమములలో అనేకులు వాయిద్యములను ప్రయోగిస్తున్నారు. "ఇది చాలా చిన్న విషయమే; మన ఆరాధన కార్యక్రమములలో వాయిద్యములను మనము ప్రయోగిస్తున్నామో లేదు దేవుడు అంతగా పట్టించుకోడు. ఈ వాయిద్యముల ప్రయోగమును పరిశుద్ధ గ్రంథము నిషేధించడం లేదు, కాబట్టి మన పాటలు మరింత మధురముగా వినబడు నిమిత్తము కొంత సంగీత వాయిద్యముల మేళవింపును జోడు చేస్తే తప్పేమీ ఉండదు" అని వారు అనుకొనవచ్చు.

ఈ విధముగా ఆలోచించేవారు ఈ ప్రశ్నలను గూర్చి ఆలోచన చేయాలి: ఆరాధనలో ఎటువంటి సంగీతము ఉండాలో దేవుడు ప్రత్యేకముగా చెప్పాడా? ఒకవేళ ఆయన నిజముగానే ఇలా చెప్పి ఉంటే, పరిశుద్ధులు పాడాలని ఆయన చెప్పడం ద్వారా (క్రొత్తనిబంధన కాలములో క్రైస్తవులు చేసిన క్రమమును అనుసరించి చూస్తే), దేవుని ఆరాధించునప్పుడు సంగీత వాయిద్యముల ప్రయోగము మరియు "వేరొక అగ్ని" అనేవి రెండూ ఒకటే కావా? ఈ వేరొక అగ్ని "దేవుడు ఆజ్ఞాపించని అగ్ని"గా చెప్పబడింది. ఆయనను ఆరాధించుటకు "దేవుడు ఆజ్ఞాపించనటువంటి" ఒక విధమైన సంగీతము ఈ సంగీత వాయిద్యములు కావా?

క్రైస్తవ జీవితమును జీవించడములో కొంతమంది క్రైస్తవులు దేవుని ఆజ్ఞలకు లోబడక యున్నారు. ఉదాహరణకు, సమాజముగా కూడుకొనుటకు మరువవద్దు (హెబ్రీ. 10:25) అని పరిశుద్ధ గ్రంథము చెప్తుందని వారికి తెలుసు, కాని సంఘ

కార్యక్రమముల నుండి వారు యిచ్ఛపూర్వకముగానే గైర్హాజరు అవుతుంటారు. (ఆజ్ఞాపించబడినది గనుకనే క్రైస్తవులు ఆరాధన కార్యక్రమములకు హాజరు కాకూడదు, కాని అది *ఖచ్చితమైన* ఆజ్ఞగా ఉన్నది గనుక వారు హాజరు కావాలి. కాబట్టి, సమాజమునకు హాజరగునట్లు మనలను ప్రేరేపించేది ఏదైనప్పటికీ, దేవుడు దానిని కోరుతున్నాడు గనుక మనము వెళ్ళవలసి ఉంది.) ఇతరులకు మంచి చేయవలసినవారిగా ఉండాలని క్రైస్తవులకు తెలిసియుండగా, వారిలో కొంతమంది తమంతట తాము ఎంతగా నిండుకొని ఉంటారు అంటే అవసరతలో ఉన్నవారికి సహాయము చేయుటకు కొంచెమైన సమయము కేటాయించనంతగా ఉన్నారు. “ఇహలోకమాలిన్యము” తమకు అంటకుండా కూడా క్రైస్తవులు తమ్ముతాము కాపాడుకోవాలని ఉంది (యాకోబు 1:27; KJV); కాని మనము తరచుగా లోకసంబంధమైన, పాపపూరితమైన ప్రయోగములలో పాలుపొందుతుంటాము. గొప్ప ఆజ్ఞ (మత్తయి 28:18-20) మనందరికీ వర్తిస్తుందని మనము గ్రహిస్తాము, కాని ఇతరులతో సువార్తను పంచుకొను విషయములో మనము ఏదైనా చేయుటకు మాత్రము ప్రయత్నించము. ప్రజలు తాము చేసిన క్రియల ఆధారముగానే తీర్పు తీర్చబడతారు (2 కొరింథీ. 5:10) - అంటే వారు లోబడియున్నారా లేదా అనే దాని ఆధారముగానే తీర్పు తీర్చబడతారు అని క్రైస్తవులు మరియు క్రైస్తవేతరులు కూడా గుర్తుంచుకోవాలి.

దేవుడు అవిధేయులైన వారిని శిక్షిస్తాడు అని చెప్పడములో ఉన్న సమస్య ఏమంటే మనమంతా వాస్తవానికి అవిధేయులమే. ఆయనకు లోబడాలని దేవుడు మననుండి కోరుతున్నాడు. ఇది ఒక ఖచ్చితమైన వాక్యము; దీనిని లేఖనములతో మనము ధృవీకరించుకొనవచ్చు. ఈ ఉన్నతమైన ప్రమాణమును కేవలము యేసుక్రీస్తు మాత్రమే అందుకొనగలిగాడు. దేవునికి విధేయతకు సంబంధించినంత వరకు, పౌలు చెప్పినది సత్యమే: “అందరును త్రోవ తప్పి యేకముగా పనికిమాలినవారైరి. మేలుచేయువాడు లేడు, ఒక్కడైనను లేడు” (రోమా. 3:12) - లేదా, (యేసు మినహా) పరిపూర్ణముగా లోబడినవాడు లేడు అని కూడా మనము చెప్పవచ్చు.

మనకు నేడు నిరీక్షణ ఉంది, కాని ఆ నిరీక్షణ మన అవిధేయతను మనము ఒప్పుకోవడం, దానిని గూర్చి పశ్చాత్తాప పడడం, మరియు దేవుడు నియమించిన విధానములో ఆయన కృప చేత మనము రక్షింపబడునట్లుగా ఆయన తట్టు తిరగడంలో ఆధారపడి ఉంది. మన అవిధేయత విషయములో పశ్చాత్తాప పడితే, దేవుడు కరుణతో మనలను క్షమిస్తాడు.

## ముగింపు

ఒక పరిశుద్ధమైన జనముగా ఇశ్రాయేలు ఉండునట్లు వారికి సహాయపడుటకు లేవీయకాండము ఉద్దేశించబడినది. ఈ దిశగా, దేవుని ప్రజలు రక్తముచే శుద్ధీకరించబడి యున్నారనియు మరియు వారి మధ్యలో నుండి అపవిత్రతను వారు దూరముగా పారద్రోలివేయాలనియు వారికి ఈ పుస్తకము తెలుపుతుంది. దీనికి తోడు, వారు నిరంతరము ఆరాధించాలి, బలులను అర్పించాలి, మరియు ఇతరుల పట్ల ప్రేమతో

వ్యవహరించాలి. ఈ అర్హతలన్నిటిని కూడా రెండు మాటలలో చెప్పవచ్చు: "దేవునికి లోబడి ఉండుడి!" ప్రజలు ఆజ్ఞలకు లోబడితే, పరిశుద్ధమైన జనముగా వారు ఉండునట్లు దేవుడు వారి నుండి ఏదైతే కోరుతున్నాడో నిజానికి దాని అంతటినీ వారు చేసినవారు అవుతారు. పరిశుద్ధ జనము అనే హోదాను వారు పొందుకొని దానిని నిర్వహించుకోవాలంటే దేవునికి విధేయత అనేది ఒకటే ఆధారము. దేవుని సమ్మతి పొందుటకు అదే ఒక మూలము. నేడు కూడా దేవుని సమ్మతిని పొందాలంటే ఇదే ఒక తాళపు చెవి వంటిది.

దేవునికి లోబడి ఉండుటకు ఇశ్రాయేలీయులకు ఎటువంటి ప్రోత్సాహకము ఇవ్వబడినది? ఈ ప్రశ్నకు ఒక సమాధానము లేవీయకాండము 26లో ఉంది, పుస్తకమునకు ముగింపులో. ఆ వాక్యభాగములో, మోషే ద్వారా దేవుడు ఆయనకు విధేయత చూపవలెననుటకు రెండు కారణములు ఇచ్చాడు. (1) దేవుని ప్రజలు ఆయనకు లోబడితే, ఆయన దేశమును దీవిస్తాడు. విధేయులైన తమ పిల్లలను సమృద్ధియైన వర్షముతో, మంచి పంటలతో, సమృద్ధియైన ఆహారముతో, క్రూర మృగముల నుండి భద్రతతో, తమ శత్రువులపై జయముతో, పెద్ద కుటుంబములతో, మరియు తన సన్నిధితో ఆశీర్వదిస్తానని ఆయన వాగ్దానము చేసాడు (26:1-13). (2) దీనికి విరుద్ధముగా, ఆయనకు లోబడకపోతే తన ప్రజలను ఆయన శపిస్తాడు. వారిపై ఆయన "కన్నులను క్షీణింపచేయునట్టియు ప్రాణమును ఆయాసపరచునట్టియు తాపజ్వరమును క్షయ రోగమును" రప్పిస్తాడు (26:16). వారు తమ విరోధుల చేతిలో ఓటమి పాలవుతారు (2:17). భూమిపై ఆయన క్షామము కలుగజేస్తాడు (26:19, 20). వారి మధ్య అడవి మృగములను పంపి వారిని బాధిస్తాడు (26:22). ఆయన వారి మధ్యలోనికి తెగులును రప్పించి వారు తమ శత్రువుల యెదుట పడునట్లు ఆయన చేస్తాడు (26:25). తమ సొంత కుమారుల కుమార్తెలనే తినునంతగా వారిపై కరువును ఆయన రప్పించి వారికి ఆకలి కలుగజేస్తాడు (26:26-29). వారు విధేయులగుటకు నిరాకరిస్తే, దేవుడు వారి భూమిని పాడుజేసి, తమ పట్టణములను నాశనము చేసి, తమ ప్రజలను అన్యజనులలో చెదిరిపోజేస్తాడు (26:31-33).

నేటి కాలములో మనమెందుకు దేవునికి లోబడాలి? అవే కారణములు: మనము లోబడితే, మనము ఆశీర్వదింపబడతాము; మనము లోబడకపోతే, మనము శపింపబడతాము. దీని అర్థము ఇశ్రాయేలు వారు ఆశీర్వదింపబడిన లేదా శపింపబడిన రీతిలోనే మనము కూడా ఆశీర్వదింపబడతాము లేదా శపింపబడతాము అని కాదు. ఈ క్రైస్తవ యుగములో, దేవుని చిత్తమును జరిగించడం వలన మనకు భౌతికమైన ఆశీర్వాదము మరియు భద్రత కలుగుతుంది అని దేవుడు వాగ్దానము చేయలేదు, లేదా ఆయన చిత్తమును జరిగించడంలో మనము విఫలమైతే భౌతికమైన బాధతో లేదా ఆర్థికమైన హానితో మనలను శపిస్తాడు అని కూడా చెప్పలేదు. నేటికాలపు ఆయన నిబంధన ఆశీర్వాదములు ఆత్మీయమైనవే కాని శరీర సంబంధమైనవి కావు. అయినప్పటికీ, మనము ఒకవేళ లోబడి ఉంటే, "ప్రతి విధమైన ఆత్మీయ ఆశీర్వాదము"తో సమృద్ధిగా ఆశీర్వదింపబడతామని మనము తెలుసుకొంటే చాలును (ఎఫెసీ. 1:3).

Coy D. Roper

సూచనలు

[1]Richard N. Boyce, *Leviticus and Numbers*, Westminster Bible Companion (Louisville: Westminster John Knox Press, 2008), 37. [2]Clyde M. Woods and Justin M. Rogers, *Leviticus-Numbers*, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 2006), 80. [3]దేవుడు తీర్పు తీర్చడం మరియు పాపులను హతము చేయడమునకు ఇతర ఉదాహరణలు సంఖ్యాకాండము 16లో తిరుగుబాటుదారులను చంపడం మరియు అపొస్తలుల కార్యములు 5లో అననీయ సప్పీరాలను హతము చేయడం. [4]కాగా, తరువాతి కాలములలోనైనా దేవాలయము యొక్క పరిశుద్ధ స్థలములో యాజకులు (ప్రధాన యాజకులు కాక) నిత్యము ధూపమును వేసేవారు. బాప్తిస్మమిచ్చు యోహాను తండ్రియైన జకర్యా లూకా 1:8, 9లో ఈ కార్యమునే జరిగించాడు. [5]R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980), 109-10. ఈ పుస్తకములో సుసాధ్యమగు ఈ విషయాలు చర్చించబడినవి. [6]"నన్ను చేరుకొనేవారి ద్వారా నా పరిశుద్ధతను బయలుపరుస్తాను" అని NAB అనువాదము అనువదించింది. NJB అనువాదము అయితే, "నాకు సమీపముగా ఉండువారికి నా పరిశుద్ధతను చూపుతాను" అని అనువదించింది. [7]John E. Hartley, *Leviticus*, Word Biblical Commentary, vol. 4 (Dallas: Word Books, 1992), 133-34. [8]మరలా, 10వ అధ్యాయములోని సంఘటనలు అదే దినమున, లేదా లేవీయకాండము 9వ అధ్యాయములోని సంఘటనలు జరుగుటకు వెంటనే జరిగినట్లుగా ఇది సూచిస్తుంది. [9]Christopher J. H. Wright, "Leviticus," in *New Bible Commentary: 21st Century Edition*, ed. D. A. Carson, R. T. France, J. A. Motyer, and G. J. Wenham (Downers Grove, Ill.: InterVarsity Press, 1994), 136. [10]సుస్పష్టముగా, బలులు అర్పించునప్పుడు అధ్యక్షత వహించడం వంటి ఇతర బాధ్యతలు వారికి ఉండి ఉన్నాయి.

[11]"పవిత్రమైన" మరియు "అపవిత్రమైన" మరియు పరిశుద్ధతలను గూర్చి లేవీయకాండము 11-15 అధ్యాయములలో విపులముగా చర్చించబడింది. [12]మోషే ఈ భాగమును తనంతట తానే కనిపెట్టి రచించి ఇక్కడ పొందుపరచాడు అని చెప్పడం ఈ వాక్యము ఉద్దేశము కాదు, లేదా ఈ సంఘటన తరువాత జరిగి ఉంటుంది కాని ఇక్కడ సందర్భమునకు సంబంధించినదిగా ఉన్నందున మోషే దీనిని ఇక్కడ పొందుపరచాడు అని చెప్పడం కూడా దీని ఉద్దేశము కాదు. సుస్పష్టముగా, నాదాబు మరియు అబీహు అనువారల మరణము తరువాత ఇది జరిగింది. జరిగిన అనేక సంగతులు లేఖనములలో నమోదు కాలేదు, కాబట్టి నమోదు చేయబడిన సంఘటనలు ఒక ప్రత్యేకమైన ఉద్దేశములతో నమోదు చేయబడినవి. [13]ఈ నియమమును Roy Gane ఈ విధముగా వివరించాడు: "అట్టి బలిపశువు యొక్క మాంసమును తినడం ద్వారా అధ్యక్షత వహిస్తున్న యాజకుడు అర్పిస్తున్న ఆ వ్యక్తి యొక్క దోషమును భరించి (. . . 'అపరాధము'; దీనినే తరచూ 'దోషము'గా అనువదించారు . . .) తద్వారా పరిహార క్రమములో ఒక సమగ్రమైన పాత్రను పోషిస్తాడు" (Roy Gane, *Leviticus, Numbers*, The NIV Application Commentary [Grand Rapids, Mich.: Zondervan, 2004], 190). [14]R. Laird Harris, "Leviticus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis Numbers*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1990), 568. ధర్మశాస్త్రము యొక్క ఆత్మను యాజకుల క్రియ మీరలేదు, అనగా అది ధర్మశాస్త్రము యొక్క అక్షరమును మీరినది అని Harris చెప్పాడు. [15]తమ తప్పిదములను కప్పి పుచ్చుకొనుటకు (అసలు అటువంటిది ఏమైనా ఉంటే ఒకవేళ) ఈ యాజకులు ఏమి చేయవలసి యున్నారో ఈ సందర్భములో మనము దానిని నేర్చుకొనవలసిన అవసరము అయితే లేదు. లేఖనములలోని చారిత్రిక లేదా కథన భాగములు ఆయా కథనములలో ప్రజలు చేస్తున్న పాపములను నిర్వచించుటకు ప్రయత్నమును ఎల్లప్పుడూ చేయవు. [16]Don DeWelt, *Leviticus*, Bible Study

Textbook Series (Joplin, Mo.: College Press, 1975), 167-68. [17]తెలియకుండా చేసిన పాపములను గూర్చి, ఉదాహరణకు, చూడండి లేవీయకాండము 4:2; "యిచ్ఛపూర్వకముగా" చేసిన పాపములను గూర్చి సంఖ్యాకాండము 15:30లో "తెలిసి చేసిన" పాపములను గూర్చి చదవవచ్చు. [18]నాదాబు మరియు అబీహులు చేసిన పాపమును George A. F. Knight "వారి యొక్క ఈ క్రియ . . . దేవుని విషయములో అవిధేయత మరియు అపనమ్మకమునకు సంబంధించిన రెచ్చగొట్టే క్రియ. ఈ మనుష్యులు 'మా యొక్క అగ్ని నీ అగ్ని అంత మంచిది ఓ దేవా. నీ అగ్నితో మాకు పనిలేదు' అని చెప్పునట్లుగా ఉంది" అని సరిగానే చెప్పాడు. (George A. F. Knight, *Leviticus*, The Daily Study Bible [Philadelphia: Westminster Press, 1981], 58.) [19]Boyce, 37. [20]లేవీయకాండము 16వ అధ్యాయము పాప పరిహార దినమున ధూపమును అర్పించడమును గూర్చి చెప్తుంది, కాని ఆ దినమున ధూపవేదిక కొరకు ఉపయోగించే అగ్ని యొక్క మూలము ప్రతిదినము ఆ వేదికపై వేసే అగ్ని యొక్క మూలమునకు కూడా వర్తిస్తుంది అని వ్యాఖ్యాతలు సాధారణంగా భావిస్తుంటారు. దహనబలి పీఠముపైని అగ్ని మండుతూనే ఉండాలి అని ధర్మశాస్త్రము ప్రత్యేకముగా తెలుపుతుంది (6:9, 12, 13 చూడండి).

[21]వారు ఇతర పనులను కూడా తప్పుగానే జరిపించి ఉంటారు. ఉదాహరణకు, ప్రధాన యాజకుడైన అహరోను ధూపవేదికపైన ధూపమును వేయవలసినవాడిగా ఉన్నాడు. నాదాబు మరియు అబీహు అనువారలు యాజకులు, కాని వారిలో ఎవరు కూడా ప్రధాన యాజకులు కారు. వారి పాపములో ఒక భాగము ప్రధాన యాజకుని యొక్క విధిని వీరు నెరవేర్చాలనే ప్రయత్నమై ఉండవచ్చు. ఇదే గనుక నిజమైతే, గర్వము మరియు పరికల్పన అనే పాపములు కూడా వారి పాపమునకు కలుస్తాయి. [22]ఈ పాప పరిహారార్థబలి యొక్క పొట్టేలును కొందరు 9వ అధ్యాయములోని పొట్టేలు వలెనే చూస్తారు. ఇదే నిజమైతే, 10వ అధ్యయములోని సంగతులు వెంటనే జరిగి ఉంటాయి, లేదా అధ్యయములు 8 మరియు 9లలో వివరించబడిన ప్రతిష్ఠ/సమర్పణ ముగిసిన ఆ దినమునే జరిగి ఉంటుంది. ఈ వచనములలోని "పాప పరిహారార్థబలిని" మరి కొంతమంది తమ పాపముల నిమిత్తము ఇశ్రాయేలు ప్రజలు ప్రతిదినము అర్పించిన మామూలు అర్పణలతో పోల్చుతున్నారు.